




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 59 | గురువారం 27 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 59 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 27 THURSDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## నామినేటెడ్ పోస్టుల జాబితా సిద్ధం - ఎవరికి ఏ పదవి..



అమరావతి: ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. 2024 ఎన్నికల సమయంలో పలువురు సీనియర్లు కూటమి కోసం ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసారు. వారిలో పలువురికి ఎమ్మెల్సీ సీట్లు.. మరి కొందరికి నామినేటెడ్ పదవుల పైన హామీ ఇచ్చారు. మూడు పార్టీల నుంచి పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ఇప్పటి వరకు రెండు విడతలుగా నామినేటెడ్ పదవులను ప్రకటించారు. కాగా, మూడో విడత జాబితా సిద్దమైంది. మూడు పార్టీల నేతలకు ఇందులో అవకాశం దక్కనుంది. ఇక, ఈ లిస్టులో భారీగా పోస్టుల ఖరారు చేసినట్లు సమాచారం.

**మూడో జాబితాలో** : కూటమి ప్రభుత్వం మూడో విడత నామినేటెడ్ పదవుల జాబితా ఉగాది నాడు విడుదల చేసేందు కు సిద్దం అవుతోంది. ఈ మేరకు కసరత్తు తుది దశకు చేరింది. దాదాపు 60 వ్యవసాయ మార్కెట్ కమిటీ లతో పాటుగా మరో 60 కీలక కార్పోరేషన్లు .. 21 ఆలయ పాలకవర్గాలకు నియామకాలు పూర్తి చేయనున్నారు. మహానాడు నాటికి పదవుల ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. టీడీపీ నుంచి పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. జనసేన, బీజేపీ నుంచి పదవులు ఆశిస్తున్న వారి లిస్టులు సీఎం చంద్రబాబుకు చేరాయి. ఇప్పటికే నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన పవన్, పురందేశ్వరి తో చంద్రబాబు చర్చించారు. ఈ నెల 30న మూడో జాబితా విడుదల దిశగా రంగం సిద్దం చేస్తున్నారు.

**తుది కసరత్తు** :నామినేటెడ్ పోస్టుల కోసం దాదాపు 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అయితే, కేవలం వ్యవసాయ మార్కెట్ కమిటీలనే ఈ జాబితాలో ఖరారు చేస్తారా.. కార్పోరేషన్ చైర్మన్లను ప్రకటిస్తారా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు పదవులు ఖరారు చేసారు. ఇక..మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై నాలుగు నెలలుగా కసరత్తు జరుగుతున్నా సామాజిక సమీకరణలు.. కూటమి పార్టీల డిమాండ్లతో ప్రక్రియ ఆలస్యం అవుతోంది.

**లిస్టులో ఉన్నదెవరు** :టీడీపీ నుంచి పోస్టులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనే యులు, పరసా రత్నం, దారపనేని నరేంద్ర, కనపర్తి శ్రీనివాసరావు, నాదెండ్ల బ్రహ్మం, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ వంటి వారు ఉన్నారు. వీరిలో ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు సీట్ల సర్దుబాటులో టికెట్లు కోల్పోయారు. అదే విధంగా జనసేన నుంచి పలువురు పదవులు కోరుతూ తమ పార్టీ అధినేతను కలిసారు. బీజేపీ నుంచి ఇప్పటికే జాబితాను సీఎం చంద్రబాబుకు ఇవ్వటం తో ఈ రెండు పార్టీలకు ఎన్ని పదవులు ఇవ్వాలనే అంశం పైన తుది చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే చంద్రబాబు ప్రతీ సారి కార్యకర్తల సమావేశంలో.. రెండో విడత పోస్టుల భర్తీ ఉంటుంద ని .. అందరికీ అవకాశం కల్పిస్తామని చెబుతూ వస్తున్నారు. దీంతో, మూడో విడతలో అవకాశం ఎవరికి దక్కుతుందనేది కూటమిలో ఆసక్తిగా మారుతోంది.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది: పవన్ కల్యాణ్



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పంది స్తూ... తనకు చాలా సంతో షంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## పిఠాపురంలో వర్మ మార్క్ రాజకీయం

### జనసేనకు ఇక..



అమరావతి: ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి లోని పార్టీలు ప్రభుత్వంలో భాగస్వాము లుకా కొనసాగుతూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ లో వర్మ గురించి నాగబాబు చేసిన వ్యాఖ్యలతో టీడీపీ స్థానిక కేడర్ ఆగ్రహంతో ఉంది. కొంత కాలంగా వర్మకు పిఠాపురంలో ప్రాధాన్యత లభించికపోయినా.. పొత్తు కోసం సర్దుకు పో పోయామని చెబుతున్న ఆయన మద్దతు దారులు.. ఇప్పుడు మాత్రం రూటు మార్చారు. తాజాగా పిఠాపురంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

**మారుతున్న లెక్కలు** : పిఠాపురంలో 2024 ఎన్నికల్లో పవన్ కోసం టీడీపీ నేత వర్మ తన సీటు త్యాగం చేసారు. కూటమి అధికారంలోకి వస్తే తొలి విడత లోనే ఎమ్మెల్సీ చేస్తామని వర్మకు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. ఆ ఎన్నికల్లో పవన్ గెలుపు కోసం వర్మ పని చేసారు. తాజాగా జనసేన సభలో నాగబాబు తన సోదరుడు పవన్ గెలుపు వెనుక ఎవరైనా ఉన్నామని భావిస్తే వారి ఖర్మ అంటూ చేసిన వ్యాఖ్యలు టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పించా యి. నియోజకవర్గంలో వర్మ పైన సానుభూతి కి కారణమయ్యాయి. గత పది నెలల కాలంలో పలు సందర్భాల్లో వర్మకు తగిన ప్రాధాన్యత లేక పో యినా.. తాము పొత్తు కారణంగా సర్దుబాటు ధోరణితో వ్యవహరించామని టీడీపీ కార్యకర్తలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోంది.

**టీడీపీ వర్సస్ జనసేన** : తాజాగా నాగబాబు వ్యాఖ్యల తరువాత వర్మ ఎక్కడా స్పందిం చ లేదు. కేడర్ మాత్రం నాగబాబు వ్యాఖ్యలను తప్పు బడుతోంది. ఇక, నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో ఆర్ ఓ ప్లాంట్ ఓపెనింగ్ లో టీడీపీ, జనసేన కార్యకర్తలు మధ్య ఘర్షణ జరిగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మను కార్యక్రమానికి పిలవకపోవడంతో టీడీపి కార్యకర్తల ఆగ్రహం వ్యక్తం చేసా రు. దీంతో, మధ్యలోనే కార్యక్రమం నుండి పిఠాపురం జనసేన ఇంఛార్జి మారెడ్డి శ్రీనివాస్ వెళ్లి పోయారు. తామంతా వర్మ చెప్పిన కారణంగానే జనసేనకు ఓటు వేసామని టీడీపీ కేడర్ నినాదాలు చేసారు. జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌ను అడ్డుకున్నారు. దీంతో, ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది.

**వర్మ నెక్ట్ స్టెప్** :వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోవటం .. ఇటు జనసేన నేతలు వర్మకు సరైన ప్రాధాన్యత కల్పిం చకపోవటం పైన టీడీపీ శ్రేణులు గుర్రుగా ఉన్నారు. వర్మ సైలెంట్ గా తన పని తాను చేసుకొని వెళ్తున్నారు. కేడర్, స్థానిక ప్రజల్లో వర్మకు మద్దతు పెరుగుతోంది. వర్మ మాత్రం నియోజకవర్గానికి సేవ చేయటమే తనకు అన్నింటికన్నా ఇష్టమని చెబుతున్నారు. నాగబాబు వ్యాఖ్యల తరువాత వర్మ ఇప్పటి వరకు వాటి పైన స్పందించలేదు. ఉగాదికి కూటమి నామినేటెడ్ పదవులను మలి విడత జాబితా ప్రకటించేందుకు సిద్దమైంది. ఈ లిస్టులో వర్మకు రాష్ట్ర స్థాయి పదవి ఉంటు ందనే వాదన వినిపిస్తోంది. అయితే, వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం ద్వారా పిఠాపు రంలో మరో పవర్ సెంటర్ ఏర్పడుతుందనే వాదన ఉంది. దీంతో.. వర్మకు పదవి విషయంలో సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## పాస్టర్ మృతిపై విచారణ చేయండి

### మాజీ సిఎం వైఎస్ జగన్ డిమాండ్



తాడేపల్లి, మత ప్రబోధకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రవీణ్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో విచారణకు ఆయన డిమాండ్ చేశారు. పాస్టర్, మత ప్రబోధకుడు ప్రవీణ్ పగడాల మృతి అత్యంత బాధాకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ అన్నారు. ప్రవీణ్ మరణంపై సన్నిహితులు, బంధు వులు అనుమానాలను వ్యక్తంచేస్తున్నందున దీనిపై నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన



అమరావతి : కేంద్ర ప్రభుత్వం గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కీలక ప్రకటన చేసింది. ఈ అంశాలకు సంబంధించి రాష్ట్రాలు చట్టాలు చేసుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడించారు. వీటిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, దీనిపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం తన నైతిక బాధ్యత నుంచి తప్పించుకుంటోందా అని మారన్ ప్రశ్నించారు.అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం నైతికతను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. ఈ అంశంపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగం నైతిక, చట్టబద్ధ అధికారాన్ని ఇచ్చిందని స్పష్టం చేశారు. సమాఖ్య నిర్మాణాన్ని అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినప్పటికీ, తమకు అందిన ఫిర్యాదుల ఆధారంగా 1410 గేమింగ్ సైట్లను నిషేధించినట్లు ఆయన తెలిపారు.

## చంద్రబాబు ఇఫ్తార్ బాయ్ కాట్ !-ముస్లిం పర్సనల్ లాబోర్డు సంచలన పిలుపు..!



అమరావతి: వక్ఫ్ చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్న తరుణంలో దానికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వంపైనా దాని ప్రభావం పడుతోంది. రేపు విజయవాడలో చంద్రబాబు ప్రభుత్వం అధికారికంగా ఇస్తున్న రంజాన్ ఇఫ్తార్ పార్టీతో పాటు జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పార్టీల్ని సైతం బహిష్కరించాలని ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. విజయవాడలో ఈ మేరకు ప్రకటన చేసింది.ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన వక్ఫ్ ఆస్తి హక్కును కాలరాసేలా కేంద్రం తెస్తున్న బిల్లుకు చంద్రబాబు పార్టీ టీడీపీ మద్దతునివ్వడంపై ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు నేతలు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో లాబోర్డు నాయకులు వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 41 సవరణలు ఉండగా.. వీటిలో నామమాత్రంగా ఆరు, ఏడు సవరణలు చేసి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్దమవుతోందని జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు రఫీక్ ఆరోపించారు. దీనికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందుల్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.రాష్ట్రంలో అధికార కూటమి పార్టీలు కేంద్రం తెస్తున్న వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇస్తున్నందున వారు ఏర్పాటు చేస్తున్న రంజాన్ ఇఫ్తార్ విందుల్ని బాయ్ కాట్ చేసి దూరంగా ఉండాలని ముస్లింలకు పర్సనల్ లాబోర్డు పిలుపునిచ్చింది. తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని, అయితే వక్ఫ్ బిల్లుకు మద్దతునిస్తున్నందునే ఇఫ్తార్ విందుల బాయ్ కాట్ పిలుపు ఇస్తున్నట్లు తెలిపింది. తద్వారా తమ నిరసన తెలపబోతున్నట్లు లాబోర్డు నేతలు తెలిపారు. కాబట్టి ముస్లింలు ఎవరూ ఈ విందుల్లో పాల్గొనవద్దని కోరింది.వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరిం చుకోవాలని ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ముస్లింల హక్కులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు చొరవ తీసుకోవాలని కూడా కోరారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల మతపరమైన అంశాల్లో జోక్యంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించారు. మతప రమైన నిర్వహణ ఆయా మతాలే చూసుకుంటాయని తెలిపారు.బిల్లులో పారదర్శకత లేదని, ముస్లింల పై జరుగుతున్న కుట్ర అని వారు ఆరోపించారు. ప్రతీ మతానికి వారికి సంబం ధించిన భూములను రక్షించుకునేందుకు బోర్డులు ఉన్నాయని, ముస్లింలకు మాత్రమే బోర్డు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. భవిష్యత్తులో అన్నిమతాలకు ఇదే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగుతాయని, ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్ లో భారీ నిరసన చేపడతామని ప్రకటించారు.

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు
- కలెక్టర్ల సదస్సులో ముఖ్య సమస్యలను ప్రస్తావించిన జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్
- తోటపల్లి కుడికాల్వ, తారకరామతీర్థ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపట్టాలని సి.ఎం. ఆదేశం
- ట్రైబల్ యూనివర్శిటీలో వసతులకు నిధులు విడుదల : ముఖ్యమంత్రి ఆదేశం
- జిల్లా కేంద్రంలో పర్యాటకుల కోసం హోటళ్ల నిర్మాణానికి సి.ఎం. ఆదేశాలు



**విజయనగరం,:**జిల్లాలో ప్రధాన సమస్యల పరిష్కారానికి రాజధాని అమరావతి వేదికగా జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని తారకరామతీర్థ సాగరం, తోటపల్లి కుడికాల్వ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి వెంటనే చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌కు ఈమేరకు ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ల సదస్సు రెండో రోజైన బుధవారం ఆయా జిల్లాల అభివృద్ధికి, వృద్ధిరేటు సాధించేందుకు తాము అనుసరించనున్న వార్షిక కార్యాచరణ ప్రణాళిక, జిల్లాలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారంపై ఆయా జిల్లాల కలెక్టర్‌లు ప్రజంటేషన్ చేసేందుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక, జిల్లాలో అభివృద్ధి సాధనకు పరిష్కరించాల్సిన ముఖ్య అంశాలపై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రజంటేషన్ ఇస్తూ ఆయా అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.జిల్లా అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్టు కీలకం కానుందని, దీనికి అవసరమైన నీటిసరఫరాను తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు నుంచే చేయాల్సి వుందని, వచ్చే జూన్ లో ఎయిర్‌పోర్టు సిద్ధమయ్యే నాటికి నీటి సరఫరా చేయాల్సి వున్నందున యీ సాగునీటి ప్రాజెక్టును అత్యవసరంగా పూర్తిచేయాల్సి వుందని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ప్రాజెక్టు పూర్తిచేయడం ద్వారా ఎయిర్ పోర్టుకు నీటి సరఫరాతోపాటు విజయనగరం పట్టణానికి తాగునీటి సరఫరాను మెరుగుపరచవచ్చని, జిల్లాలో మరో 16వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగునీటిని కూడా అందించడం సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసేందుకు నిధులు ఏమేరకు అవసరమవుతాయో అంచనాలు వేసి నివేదించాలని జలవనరుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని సి.ఎం. ఆదేశించారు. దీనితో పాటు తోటపల్లి కుడికాల్వను కూడా పూర్తిచేయడం ద్వారా 23,119 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీటిని అందించవచ్చని తద్వారా జిల్లాలో తలసరి ఆదాయం పెరిగే అవకాశం వుందని కలెక్టర్ వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు రూ.105.63 కోట్లు అవసరమవుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.చింతపల్లి వద్ద ఫిష్ లాండింగ్ సెంటర్ నిర్మాణాన్ని ఏ పి మారిటైమ్ బోర్డు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని, తద్వారా మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని కలెక్టర్ వివరించారు. దీనిపై మాట్లాడి నిర్మాణంలో వున్న అవరోధాలను తొలగించే ప్రయత్నం చేయాలని మత్స్యశాఖ ఉన్నతాధికారులను సి.ఎం. ఆదేశించారు. జిల్లాలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటులో భాగంగా నీటిసరఫరా, ఎప్రోచ్ రోడ్డు, విద్యుత్ సరఫరా, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చర్యలు చేపట్టాల్సి వుందని, ఇందుకు అవసరమైన నిధులు రూ.29.15 కోట్లను విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోరారు. దీనిపై స్పందిస్తూ ఉన్నతవిద్యాశాఖ ద్వారా అవసరమైన నిధుల విడుదలకు చర్యలు చేపట్టాలని ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను ఆదేశించారు.జిల్లాలో డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకత వుందని, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో కొన్నింటిని జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఐదు యూనిట్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరగా, దీనిపై తగిన చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును సి.ఎం. ఆదేశించారు. జిల్లాలో పర్యాటకుల వసతుల కల్పనలో భాగంగా పర్యాటకుల కోసం హోటళ్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావలసి వుందని సి.ఎం. చెప్పారు. జిల్లాల్లో పర్యటనలకు వచ్చే పర్యాటకులు ఆయా జిల్లాలోనే రాత్రి బస చేసేలా అనువైన వసతులు ఏర్పడాల్సి వుందని పేర్కొన్నారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్తరాంధ్ర జోనల్ ఇన్ ఛార్జి అధికారి బి.రాజశేఖర్ కూడా సమావేశంలో మాట్లాడారు.

# టిఎస్ పి ప్రాంత అంగన్వాడి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**పార్వతీపురం,** గిరిజన సబ్ ప్లాన్ (టి ఎస్ పి) ప్రాంత అంగన్వాడి పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖాధికారి డా.టి.కనక దుర్గ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం, సీతంపేట లోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియాలలో 9 అంగన్‌వాడీ వర్కర్లు, 15 అంగన్‌వాడీ హెల్పర్‌లు,12 మినీ అంగన్వాడి కార్యకర్తల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయినట్టు చెప్పారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఏప్రిల్ 4వ తేదీ లోగా సంబంధిత ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు. పార్వతీపురం డివిజన్ కు సంబంధించి పార్వతీపురం మండలం విఆర్ పేట కేంద్రంలో అంగన్వాడి వర్కర్ 1, సహాయకులు 1, మిని అంగన్వాడి కార్యకర్త 1,కొమరాడలో మిని అంగన్వాడి కార్యకర్త 2, సాలూరులో అంగన్వాడి వర్కర్ 2, సహాయకులు 2, మిని అంగన్వాడి కార్యకర్త 2,పాచిపెంటలో అంగన్వాడి వర్కర్ 1, సహాయకులు 5, మిని అంగన్వాడి కార్యకర్త 5,మక్కువలో అంగన్వాడి వర్కర్ 3, సహాయకులు 1, పాలకొండ డివిజన్ కు సంబంధించికురుపాం అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి వర్కర్ 1, సహాయకులు 1,జి.యం.వలసలో అంగన్వాడి సహాయకులు 2, భద్రగిరి, గుమ్మలక్ష్మిపురంలో అంగన్వాడి వర్కర్ 1, సహాయకులు 2 , మొత్తం 34 ఖాళీలు భర్తీ చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పార్వతీపురం విఆర్ పేట అంగన్వాడి వర్కర్ పోస్ట్ ఓసి కి, సీతంపేట మిని అంగన్వాడి వర్కర్ పోస్ట్ ఎస్టి, చిన్న బొండపల్లి అంగన్వాడి కేంద్రం3లోని అంగన్వాడి హెల్పర్ బిసి-డి, బాలగోడబ 2 కేంద్రంలో హెల్పర్ ఎస్టి, తాడంగివలస మిని అంగన్వాడి వర్కర్ ఎస్టి, బట్టిమునగవలస మిని అంగన్వాడి వర్కర్ ఎస్టి, కురుకుట్టి అంగన్వాడి కేంద్రం 1 లో అంగన్వాడి హెల్పర్ ఓసి, దత్తివలస అంగన్వాడి వర్కర్ బిసి-ఏ, యెగువ మీనాడంగి అంగన్వాడి హెల్పర్ ఎస్టి, చిన్న ఊటగెడ్డ అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ ఓసి, యం.కొత్తవలస మిని అంగన్వాడి కేంద్రంలో వర్కర్ ఎస్టి, బందనల్ మిని అంగన్వాడి కేంద్రంలో వర్కర్ పోస్ట్ ఓసి మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అంగన్వాడి, మిని అంగన్వాడి కార్యకర్త, అంగన్వాడి ఆయా పోస్టులకు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత ఉండాలన్నారు. పోస్టుల భర్తీలో భర్తీ చేయుటకు, రద్దు చేయుటకు కమిటీ ఛైర్మన్ కు పూర్తి అధికారం ఉందన్నారు.

**అర్హతలు:** అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీసహాయకులు 21-35 సంవత్సరము వయస్సు, ఎస్.సి,, ఎస్.టి. కేంద్రంలకు ఎస్.సి, ఎస్.టి.కేటగిరికి రోస్టర్లో నమోదు అయిన పోస్టులకు 21 సంవత్సరములు నిండిన అభ్యర్థులు లేదా, 18సంవత్సరములు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకులు, మినీ అంగన్వాడి కార్యకర్తల భర్తీకి మహిళా అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులని పేర్కొన్నారు. పదవ తరగతి పాస్ అయిన అభ్యర్థి లేకపోతే దరఖాస్తు చేసిన వారిలో ఉన్నత తరగతి పాస్ అయిన అభ్యర్థి దరఖాస్తును పరిశీలించడం జరుగుతుందన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్ వాడి కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకులు నియామక మునకు స్థానిక నివాసం కలిగిన వివాహిత మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆ ప్రకటనలో ఆమె సూచించారు.

# వాణిజ్య బ్యాంకులకు ధీటుగా కేంద్ర సహకార బ్యాంకు

## జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి దత్తి సత్యనారాయణ



**శ్రీకాకుళం,** వాణిజ్య బ్యాంకులకు ధీటుగా శ్రీకాకుళం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పనిచేస్తుందని శ్రీకాకుళం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి దత్తి సత్యనారాయణ అన్నారు. బుధవారం శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సహకార బ్యాంకులు అన్నీ శతశాతం కంప్యూటరీకరణ పూర్తి చేసికుంటున్నాయని ఈ నెలాఖరు నాటికి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 42ప్రాధమిక వ్యవసాయ శాఖ పరపతి సంఘాలు అన్నీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కంప్యూటరీకరణ చేశామని దీనివల్ల అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శిక సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత రబీ సీజన్లో శ్రీకాకుళం జిల్లాలో 650 కోట్ల రూపాయలు పంట ఋణాలు అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.. అన్ని రకాల రుణాలు కేంద్ర సహకార బ్యాంకు ద్వారా మంజూరు చేస్తున్నామని వ్యవసాయ రంగానికి ధీటుగా వ్యవసాయేతర రంగాలకు కూడా రుణాలు ఇస్తున్నామని అన్నారు.. రాష్ట్రంలో ఒక మోడల్ బ్యాంక్ గా కేంద్ర సహకార బ్యాంకు తయారుచేయటం తమ ప్రథమ కర్తవ్యం మన్నారు అంతకన్నా ముందు రాష్ట్ర సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ వరప్రసాద్.. ఇతర బ్యాంక్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గస్తీ విధులలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పోలీస్ శాఖ

**అర్ధరాత్రుళ్లు బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి**
**ఎమ్.ఎస్.సి.డి పరికరం ద్వారా అనుమానితుల వేలి ముద్రల సేకరణ**
**బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు, ఏటీఎం లు, బ్యాంకులు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో గస్తీ ముమ్మరం**




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 26 : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు సమర్థవంతంగా రాత్రి పూట గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు, ఏటీఎం లు, బ్యాంకులు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో విస్తృతంగా గస్తీ నిర్వహిస్తున్నారు. గస్తీ నిర్వహించే సిబ్బంది విధులలో అధునాతన సాంకేతిక పరికరాలను వినియోగిస్తున్నారు. ఎవరైనా అనుమానితులు తారస పడితే వారిని విచారించి వారి వేలిముద్రలను మొబైల్ సెక్యూరిటీ చెక్డ్ డివైస్ (ఎమ్.ఎస్.సి.డి) పరికరం ద్వారా సేకరిస్తున్నారు. దీనిలో గతంలో నేరం చేసిన వారి వివరాలు నిక్షుప్తం చెయ్యబడి ఉంటాయి. అనుమానితుడు వేలి ముద్రలను స్కాన్ చేసి వారిపై ఎక్కడైనా కేసు నమోదు అయినట్లయితే ఆ వివరాలను తెలుసుకొని స్టేషన్ ఏస్.హెచ్.ఓ లకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపేందుకు, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో జిల్లా పోలీసులు రాత్రిపూట గస్తీ విధులు పటిష్టంగా నిర్వహిస్తున్నారన్నారు. ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ రాత్రి వేళల్లో లాడ్జిలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లలో కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తున్నారన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మొబైల్ సెక్యూరిటీ చెక్డ్ డివైస్ (ఎమ్.ఎస్.సి.డి) పరికరం ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించి వారి గత నేర చరిత్ర తెలుసుకోవడం జరుగుతుందన్నారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న 7953 మంది వ్యక్తుల వేలిముద్రలను ఈ పరికరం ద్వారా స్కాన్ చేయడం జరిగిందన్నారు. వారిలో 17 మంది గతంలో వివిధ రకాల కేసులలో ముద్దాయిలుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అత్యవసర సమయంలో మినహా వివిధ కారణాలతో అర్ధరాత్రుళ్లు బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వారి యొక్క వ్యక్తిగత గుర్తింపు కార్డు ఏదైన వెంట తెచ్చుకోవాలన్నారు. గుర్తింపు కార్డు లేనివారిని అనుమానితులుగా పరిగణించి విచారించవలసి ఉంటుందన్నారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రశ్నించినప్పుడు వారికి సహకరించాలన్నారు. నేరాలను నియంత్రించడానికి పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# జర్నలిస్టులపై దాడులకు తేగాబడితే సహించేది లేదు: "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్"



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 26 : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా నిలిచిన మీడియా రంగం పై దాడులు చేయటం హేయమైన చర్య అని "బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్" అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మీడియా రంగం పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తాహసిల్దార్ సలీమా కూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపటి కోసం దినపత్రికలో గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్ గా పనిచేస్తున్న గంగాధర్ ను బెదిరించటం, అంతేకాకుండా భౌతిక దాడులకు ప్రయత్నించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులపై దాడులకు తెగబడటం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని వార్తలు రాసిన విలేకరిపై దాడి చేయడం చాలా దారుణమని అన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండ చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, రేపటి కోసం జిల్లా బ్యూరో చాన్ భాష, బండ్రెడ్డి గోపి, చీమల దీన్నే నారాయణ, మద్దిబోయిన గోపి, సుభాని, జోగి సువర్ణ రాజు, విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, చప్పిడి వెంకట్రావు, జంగం దాసు, కత్తి రాజు, షాజహాన్, పులిపాటి రాజు, వీరేష్, షాలేం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో బోటింగ్‌పై వివాదం.. తీవ్ర అభ్యంతరాలు, అసలు సంగతి తెలిసి!

అమరావతి : తిరుమలలో పాపవినాశనంలో బోటింగ్ అంశంపై వివాదం రేగింది. భక్తుల దాహార్తిని తీర్చే తిరుమలలోని పాపవినాశనం డ్యాంలో ఐదుగురు వ్యక్తులు బోటింగ్ చేశారు.. వీరు కయాక్ బోట్లలో తిరిగారు. తిరుమలలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పాపవినాశనం డ్యాంలో బోటింగ్ ఏర్పాటు కోసమని ప్రచారం జరిగింది. ఈ విషయం బయటకు రావడంతో విమర్శలు రావడంతో అటవీశాఖ అధికారులు స్పందించారు.. ఈ బోటింగ్ అంశంపై క్లారిటీ ఇచ్చారు.తిరుమలలో బోటింగ్ కోసం ట్రయల్ రన్ అంటూ ప్రచారం జరిగింది. తిరుమలలోని పాపవినాశనంలో బోటింగ్ ట్రయల్ రన్ చేపట్టారని.. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారనే చర్చ జరిగింది. కుమారధార, పసుపుధార నుంచి నీళ్లు మొత్తం పాపవినాశనంలోకి వస్తుంది.. ఆ ప్రాంతంలో టీటీడీకి చెందిన పాపవినాశనం తీర్థం, గంగాదేవి ఆలయం ఉంది. అయితే అక్కడ బోటింగ్ నిర్వహించడం ఏంటని.. తిరుమల పుణ్యక్షేత్రాన్ని ఇలా పర్యాటక కేంద్రంగా మార్చే ప్రయత్నాలు సరికాదని భక్తుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో అధికారులు స్పందించారు.. బోటింగ్ అంశంలో క్లారిటీ ఇచ్చారు.తిరుమలలోని పాపవానాశనం డ్యామ్లో బోటింగ్ అంశంపై జిల్లా అటవీశాఖ అధికారి పి వివేక్ స్పష్టత ఇచ్చారు. 'మంగళవారం ఉదయం పాపవినాశనం డ్యామ్ చుట్టూ పడవలతో తనిఖీలు జరిగాయి. శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్, శేషాచలం బయోస్ఫేర్ రిజర్వ్ లోని పాపవినాశనం డ్యామ్ లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయడానికి ఈ పడవలను ఉపయోగించాము.. తనిఖీలకు వినియోగించిన సంబంధిత పడవలను ఇప్పటికే వెనక్కు తీసుకురావడం జరిగింది' అని వివేక్ తెలిపారు.తిరుమలలో భక్తుల దాహార్తిని తీర్చే పాపవినాశనం డ్యాంలో ఐదుగురు వ్యక్తులు కయాక్ బోట్లలో తిరిగిన వ్యవహారం చర్చనీయాంశమైంది. తిరుమలలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పాపవినాశనం డ్యాంలో బోటింగ్ ఏర్పాటు చేసేందుకు ట్రయల్ రన్, సర్వే నిర్వహించినట్లు ప్రచారం జరిగింది. భక్తుల తాగునీటిలో బోటింగ్ చేయడం ఏంటనే విమర్శలు వచ్చాయి. 'బాలపల్లె, చిట్వేల్ అటవీ ప్రాంతం వరకు బయోస్పియర్ సరిహద్దులున్నందున రక్షణకు ఈ ప్రదేశం కీలకమవుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బయోస్పియర్ రిజర్వు పరిధిలో ఎకోటూరిజం అభివృద్ధికున్న అవకాశాలను పరిశీలిస్తున్నాము. తిరుమల వంటి పుణ్యక్షేత్రం పరిధిలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేముందు అందరి అభిప్రాయాలు తీసుకుంటామని.. సమ్మతి లభిస్తేనే ముందుకెళతాము' అంటున్నారు అధికారులు.'తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 30వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో కలిసి టీటీడీ ఈవో జె శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని చెప్పారు. ఈ ఆగమ ప్రక్రియ లో నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు' అని టీటీడీ ప్రకటనలో తెలిపింది.

# క్షతగాత్రులను పరామర్శించిన విశ్వ జన కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు, దళిత నాయకులు



తాళ్లరేవు (రాయల్ జర్నలిజం)మార్చి , 26 :బుధవారం కే గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి చెందిన కొంతమంది ఫంక్షన్ నిమిత్తమై ఉప్పలగుప్తం ఆటోలో వెళుతుండగా ఇంజరం గ్రామం దాటిన తర్వాత ఆటోను టాటా ఐషర్ ఢీకొట్టడంతో పదిమందికి తీవ్ర గాయాలై ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రికి తరలించగా సుమారుగా పదిమందిని యానం ఏరియా ఆసుపత్రి నందు చేర్చి చికిత్సను అందిస్తున్నారు విషయం తెలిసిన ప్రజాసేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం ప్రమాద విషయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ తెలియజేయగా తక్షణమే కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రి యాజమాన్యాన్ని యానం ఏరియా ఆస్పత్రి సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డీ ఏడుకొండలు దళిత నాయకులు స్వామి కాశి స్వామి, కొప్పుల నాగన్న ఏరియా హాస్పిటల్ కి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించడం జరిగింది

## ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ..

# చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఏలూరు, మార్చి - 26...**




వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించిన ఆయన,,, దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఎండాకాలం పూర్తిగా రాకమునుపే ఎండలు దంచి కొడుతున్నాయి. దీంతో వివిధ అవసరాలు, పనుల నిమిత్తం జిల్లా కేంద్రమైన ఏలూరుకు వచ్చే అనేక మంది ప్రజలు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వంతో పాటూ పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇదేక్రమంలో తాజాగా బుధవారం న్యూ మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏలూరు 1టౌన్‌లోని న్యూ మార్కెట్ ప్రాంతంలో, అలాగే దుడ్డు రాజారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారపు పేటలో రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన ఆయనకు అక్కడి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం చలివేంద్ర కేంద్రాలను రిబ్బన్లు కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే చంటి,,, పాదచారులు, వాహనదారులకు స్వయంగా మజ్జిగను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ పనులు, అవసరాలతో ఏలూరు నగరానికి వచ్చే బాటసారులు, వాహనదారులు దాహార్తితో ఇబ్బంది పడకూడదనే ఆలోచనతోనే చలివేంద్రాల ఏర్పాటుకు పిలుపునిచ్చానని తెలిపారు. తన పిలుపును అందుకున్న అనేక మంది స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు ఏలూరు అసెంబ్లీ నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ యర్రంశెట్టి నాగబాబు, నాయకులు దళపతిరాజు శ్రీనివాసరాజు, ఇనపకుర్తి నారాయణరావు, శ్రీను, పైడేటి రఘు, చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య, మారం అను, నంగులూరి సత్యనారాయణ, ఊడా దుర్గాప్రసాద్, 24వ డివిజన్ నాయకులు చేకూరి గణేష్, రంజిత్ కుమార్, రాజ్‌కు మార్, నాని, శ్రీధర్‌బాబు, లంకపల్లి మాణిక్యాలరావు, గూడూరి వాసు, లంక రాజబాబు, దుడ్డు దేవమణి, న్యూ మార్కెట్ వర్తకులు తదితరులు పాల్గొన్నారు...

# నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 26 : కాకినాడ నగరంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి అనంతరం అదనపు కమిషనర్ సుధాకర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా కాకినాడ నగరంలో మార్చి 11 నుండి 20 వరకు వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు సిపిఎం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు. పెన్షనర్స్ ప్యారడైజ్గా పేరుగాంచిన కాకినాడ దోమల నిలయంగా మారిపోతుందన్నారు. నగరంలో సామాన్యుల సొంతింటి కల నెరవేర్చాలని, టిడ్కో గృహాలు నిర్మాణం పూర్తి చేయాలని, స్థలం ఉన్నవారికి హౌసింగ్ లోన్ మంజూరు చేయాలన్నారు. నగరంలో వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా చూడాలని, శివారు ప్రాంతాల్లో పరిశుభ్రమైన నీరు అందించాలన్నారు. జగన్నాధపురం ఉప్పుటేరుపై మూడో వంతెన నిర్మించాలని, నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలన్నారు. నగర పాలక సంస్థ అధికారులు సాయంత్రం వేళల్లో పేటల్లో పర్యటించాలని కోరుతున్నా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కాకినాడ నగర పాలక సంస్థకు ఎన్నికలు నిర్వహించి ప్రజా పాలన కొనసాగించాలన్నారు.సిపిఎం దృష్టికి వచ్చిన వివిధ ప్రాంతాల సమస్యలను రాతపూర్వకంగా అదనపు కమిషనర్కు సమర్పించగా సానుకూలంగా స్పందించా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట, నాగాబత్తుల సూర్యనారాయణ, ప్రసాద్లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ల పద్మ, వెంకట్రావు, కె సత్తిబాబు, భూలక్ష్మి, భారతి, సత్యానందం, సుధాకర్, సత్యనారాయణ, సురేష్, విజయ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖ సీఎం సహాయనిధి

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండబాబు




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 26 :అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖలా సీఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సారధ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, మన ముఖ్యమంత్రి చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, వైద్య ఖర్చులు భారమై ఆర్థిక స్థోమత లేని అనేకమంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో భరోసానిస్తుందని తెలిపారు. కాకినాడ నియోజకవర్గానికి సంబంధించి 8 మంది లబ్ధిదారులకు 6 లక్షల 15 వేల రూపాయలు అందించారని, పేద ప్రజలకు నేనున్నానంటూ చేయూత అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పాలన సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రంలోకి దేశ, విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని, లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అరదాడి శివ, పిర్ల లక్ష్మీ ప్రసన్న, గురుసు దుర్గారావు, సంఘాని నాగూర్, పిన్నంరెడ్డి బుజ్జి, పట్టా శేఖర్, తిప్పాని విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో పేద వర్గాల నివాసిత ప్రాంతాల్లో... వసతుల కల్పనకు ప్రతిపాదనలు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ(రాయల్ జర్నలిజం)మార్చి , 26 : గుడివాడ పట్టణంలోని పేద,అల్పాదాయ వర్గాలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు రూ.86 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో... పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రూ.22.50 కోట్లతో తాగునీటి పంపిణీ నిర్వహణకు, పైప్లైన్లు మరియు నూతన ట్యాంకుల నిర్మాణ ప్రతిపాదనలు,రూ.10.90 కోట్లతో కనీస వసతుల కల్పనకు రూపొందించిన ప్రతిపాదనలు.....రూ.52.74 కోట్లతో పట్టణంలోని పెద్ద వీధి, కొత్తపేట, ముబారక్ సెంటర్, కొత్తపేట, బైపాస్ రోడ్డు, గుడ్ మాన్ పేట తదితర 13 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు, సీనరైజ్ మురుగు నీటి శుద్ధి ట్యాంక్ నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టుగా రూపొందించిన అంచనాల ప్రతిపాదనలను.... గుడివాడ పట్టణ శాటిలైట్ మ్యాప్ నమూనా ద్వారా ఎమ్మెల్యే రాముకు వివరించారు. పట్టణ పరిధిలో జరుగునున్న అభివృద్ధి పనులు వివరాలు...వాటి నిర్మాణం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాల వివరాలను ఎమ్మెల్యే రాము అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులకు సిస్ట్ కన్సల్టెన్సీ సంస్థ రూపొందించిన డిపిఆర్ ను ఎమ్మెల్యే రాము పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ రూప రేఖలు మార్చేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అధికారులు రూపొందించిన అంచనాల నిధులు సాధించేందుకు మున్సిపల్ మంత్రి నారాయణ, సంబంధిత శాఖల ఉన్నత అధికారులను కలుస్తానన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో... ఎంపీ వల్లభనేని బాలసౌరీతో కలిసి అమృత 2.0నుండి నిధులు సాధింకుస్తానన్నారు .ప్రధానంగా పెరుగుతున్న పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గుడివాడ అభివృద్ధికి తాను చేసే కృషికి ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించినప్పుడే సత్ఫలితం ఉంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈ.ఈ స్వామి నాయుడు, డి.ఈ పాండురంగ, మున్సిపల్ ఎం.ఈ. ఏ ఎస్ ఎన్ ప్రసాద్,సిస్ట్ కన్సల్టెన్సీ డైరెక్టర్ శాస్త్రి,పబ్లిక్ హెల్త్,మున్సిపల్ ఏ.ఈ లు,సిస్ట్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిఠాపురంవాసులకు తీపికబురు.. రూ.59.70 కోట్లతో అక్కడే ఫిక్స్, ఇక ఆ కష్టాలు తీరినట్లే!

అమరావతి :డిప్యూటీ పవన్ కళ్యాణ్ సొంత నియోజక వర్గమైన కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే క్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.59.70 కోట్లు మంజూరు చేసింది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తొలుత నిర్మాణ వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరించి.. ఆ తరువాత కేంద్ర రహదారి మౌలికవసతుల నిధి కింద రీయింబర్స్‌మెంట్ చేసుకుంటుంది.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్న ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లాలోని పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు శుభవార్త. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న సామర్లకోట-ఉప్పాడ రోడ్డులో రైల్వే క్రాసింగ్ వద్ద వంతెన (ఆర్వోబీ)కి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కొత్త ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.59.70 కోట్లు మంజూరయ్యాయి. డిప్యూటీ పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేరింది. ఈ మేరకు ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనా ర్దన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఆర్వోబీపై హామీ ఇవ్వగా.. తాజాగా పిఠాపురంలో ఆర్వోబీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీనికి సంబంధి ంచిన ఉత్తర్వులను మంత్రి జనార్దన్ రెడ్డి విడుదల చేశారు. పిఠాపురంలో ఈ ఆర్వోబీ నిర్మాణానికి గత ఎన్నికల సమయ ంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని.. అందులో భాగంగా పరిపాలన అనుమతులిచ్చినట్లు మంత్రి తెలిపారు. వంతెన నిర్మాణానికి అయ్యే ఖర్చును మొదట రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది.. ఆ తర్వాత కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.

మొగల్తూరుకు పవన్ కళ్యాణ్

మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 28న ఉదయం మొగల్తూరులో, సాయంత్రం పెనుగొండలో గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆయా గ్రామాల ప్రజలు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. గ్రామాలకు కావాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి, వాటిపై దృష్టి పెడతారు. పవన్‌కల్యాణ్ పేషీ అధికారులు కూడా ఈ సభలకు హాజరవుతారు. మొగల్తూరులో పవన్ కుటుంబ మూలాలు ఉన్న సంగతి తెలిసిందే.

బలభద్రపురంలో పున:పరిశీలన

తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురంలో క్యాన్సర్ కేసులపై పునఃపరిశీలన చేపట్టాలని 'ప్రజల కోసం సైంటిస్టుల టీమ్' కార్యదర్శి డాక్టర్ కె.బాబూరావు జిల్లా కలెక్టర్‌ను కోరారు. క్యాన్సర్ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి.. వారిని గుర్తించే విషయంలో లోపాలు సరిచేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. గ్రామ సమీపంలోని కెమికల్ ఫ్యాక్టరీ ప్రభావాన్ని పరిశీలించి.. కేసుల పెరుగేందుకు దారితీసిన కారణాలను విశ్లేషించాలని కోరారు. క్యాన్సర్ కేసులు జాతీయ సగటుతో పోలిస్తే తక్కువ అని చెప్పడం సమస్య తీవ్రతను తక్కువ చేసి చూపడమేనన్నారు. ఈ గ్రామంలో 10,800మంది ఉంటే.. మూడు రోజులపాటు సర్వే చేసి 38 క్యాన్సర్ కేసులు



గుర్తించారన్నారు. ఈ లెక్కల్ని అమెరికా సగటుతో పోల్చి చాలా తక్కువ కేసులు నమోదయ్యాయని చెబుతున్నారే తప్ప.. మన దేశ, రాష్ట్రాల సగటును పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. బలభద్రపురంలో నమోదైన కేసులను రాష్ట్ర సగటుతో పోల్చాలన్నారు. అప్పుడే ఇక్కడి తీవ్రత తెలుస్తుందంటున్నారు.

# ఏపీలో కొత్తగా అక్కడ క్రికెట్ స్టేడియం..




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడానికి అడుగు లేవస్తోంది. క్రీడా మైదానాలు, మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. తిరుపతిలో స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన క్రికెట్ స్టేడియంను శాప్ స్వాధీనం చేసుకుని క్రీడాకారుల సాధనకు, పోటీలకు అనువుగా తీర్చిదిద్దనున్నారు. అదనంగా సమీకృత క్రీడా సముదాయాన్ని కల్పించడానికి చర్యలు చేపట్టారు. అయితే శాప్ ఛైర్మన్ రవినాయుడు స్పెషల్ రిక్వెస్ట్‌తో ఈ స్టేడియంకు టీటీడీ రూ.కోటి కేటాయించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పోర్ట్స్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా క్రీడా మైదానాలు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రౌండ్‌లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో తిరుపతి స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన క్రికెట్ స్టేడియంను శాప్ స్వాధీనం చేసుకుని క్రీడాకారులకు అనువుగా తీర్చిదిద్దనుంది. శ్రీశ్రీనివాస క్రీడా సముదాయానికి అనుసంధానంగా కొత్త క్రికెట్ స్టేడియం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి రానున్నాయి. అయితే ఈ మేరకు టీటీడీ శుభవార్త చెప్పింది.తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ.కోటి కేటాయించినందుకు టీటీడీకి శాప్ ఛైర్మన్ రవినాయుడు ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులకు శాప్ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా క్రీడాభివృద్ధికి టీటీడీ సహకారం అందిస్తోందని.. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి సహకరించాలని టీటీడీ ఛైర్మన్‌కు రవినాయుడు గతంలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రూ.కోటి కేటాయించిన టీటీడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఇంతకుముందు తిరుపతిలో క్రికెట్ ఆడేందుకు ఎస్వీయూ తారకరామ మైదానం మాత్రమే ఉండేది. ఇప్పుడు శాప్ ఆధ్వర్యంలో స్టేడియం ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీని కోసం శాప్ ఛైర్మన్ రవి నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. తిరుపతి స్మార్ట్‌సిటీ నిధులతో గొల్లవానిగుంటలో నిర్మించిన క్రికెట్ స్టేడియంను శాప్ ఆధీనంలోకి తీసుకురావడానికి కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్యను ఒప్పించారు. ఇటీవల ఈ అంశాలపై చర్చించారు.ప్రస్తుతం 65 మంది కూర్చునే పెవిలియన్, 315 మంది కూర్చునే విధంగా గ్యాలరీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.6 కోట్లలో రూ.4.5 కోట్ల పనులు పూర్తయ్యాయి. గొల్లవానిగుంటలో సమీకృత క్రీడా సముదాయం నిర్మాణం కోసం అదనంగా రూ.2 కోట్ల ప్రతిపాదన సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. శాప్‌నకు సంబంధించిన స్టేడియం ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్న ఆలోచనతో శాప్ ఛైర్మన్ రవి నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీని ద్వారా తిరుపతిలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మేరకు టీటీడీ రూ.కోటి కేటాయించింది.

# 7 అడుగుల గొయ్యి తీసి.. యోగా టీచర్‌ను సజీవంగా పాతిపెట్టాడు..!

చండీగఢ్ : ఎంతో డీసెంట్ కనిపించే ఓ వ్యక్తి మూడో కంటికి తెలియకుండా ఓ వ్యక్తిని సజీవ సమాధి చేశాడు. భార్యపై అనుమానం పెంచుకుని ఇంతటి దారుణానికి పాల్పడ్డాడు. ముందుగా బాధితుడిని కిడ్నాప్ చేసి, అనంతరం ఏడు అడుగుల లోతైన గొయ్యిలో సజీవంగా పాతిపెట్టాడు. నేరం జరిగిన మూడు నెలల తర్వాత మార్చి 24న మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడం ఈ దారుణం వెలుగు చూసింది. ఈ షాకింగ్ ఘటన హర్యానాలోని చార్కి దాద్రిలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే..రోహ్‌తక్‌లోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో జగదీప్ అనే వ్యక్తి యోగా టీచర్‌గా పనిచేస్తున్నాడు. అయితే గతేడాది డిసెంబర్ 24న విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా జగదీప్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. నిందితుడు అతని చేతులు, కాళ్లు కట్టేసి, శబ్దం చేయకుండా నోటికి టేపులు కట్టాడు. ఆ తర్వాత అతన్ని నిర్జన ప్రదేశంలో ఉన్న ఓ పొలం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ నిందితుడు లోతైన గొయ్యి తవ్వి ఉండటం చూశాడు. బోరుబావి కోసం తవ్విన ఆ గుంతలో జగదీప్‌ను సజీవంగా పాతిపెట్టాడు. అనతరం ఏమీ ఎరగనట్లు ఇంటికి పోయాడు. అయితే కిడ్నాప్ జరిగిన 10 రోజుల తర్వాత ఫిబ్రవరి 3న జగదీప్ మిస్సింగ్ కేసు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. పోలీసులు మూడు నెలల పాటు దర్యాప్తు చేశారు.

బెట్టింగ్ కేసులో సినీ సెలబ్రెటీలకు బిగ్ రిలీఫ్.. కొత్త ట్విస్ట్!

జగదీప్ కాల్ రికార్డులు ఈ కేసులో కీలకమైన ఆధారంగా నిలిచాయి. ఫోన్ కాల్స్ ఆధారంగా ధరంపాల్, హర్దీప్ అనే ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి కుల్దీప్ తెలిపారు. విచారణలో నిందితులు హత్యకు సంబంధించిన భయంకరమైన వివరాలను వెల్లడించారు. జగదీప్ అద్దెకు ఉంటున్న భవనంలోనే నివసిస్తున్న ఒక మహిళతో అతడు వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ సంబంధం ఆ మహిళ భర్తకు తెలియడంతో.. అతడే ఈ హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. జగదీప్‌ను సజీవంగా పాతిపెట్టడానికి ముందు అతడిపై దాడి చేశారా? కత్తులతో పొడిచారా? అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి హెచ్చరిక.. మార్చి 31లోపు ఇలా చేయాల్సిందే.. రేషన్, పథకాలకు ఇబ్బంది



అమరావతి : ఏపీ ప్రభుత్వం మరోసారి రేషన్‌కార్డులు ఉన్నవారిని అప్రమత్తం చేసింది. మరో ఐదు రోజుల్లో డెడ్‌లైన్ ముగుస్తుంది.. ప్రతి ఒక్కరు అప్పటిలోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచిస్తున్నారు. లేని పక్షంలో రేషన్ నిలిచిపోతుందని హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా రాష్ట్రం నుంచి వలస వెళ్లినవారు, చిన్నపిల్లలు, మృతులు, 80 ఏళ్లకు పైబడిన వారిని గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-కేవైసీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది అని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఉన్నవారిని అలర్ట్ చేస్తోంది.. మరో ఐదు రోజులే గడువు ఉందని.. ఈలోపు రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచిస్తోంది. ఒకవేళ ఈ కేవైసీ పూర్తి చేయకపోతే బియ్యం పంపిణీ నిలిచిపోయే ప్రమాదం ఉందని గమనించాలంటు న్నారు. వాస్తవానికి గతంలోనే రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరికి ఈ కేవైసీ చేశారు.. కానీ చాలామంది ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో ప్రభుత్వం ఈ కేవైసీ చేసుకోవాలని సూచిస్తోంది. ఈ కేవైసీ పూర్తి చేస్తే రేషన్ పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండదం టున్నారు.. రేషన్ బియ్య పక్కదారి పట్టకుండా ఉంటుందం టున్నారు.రేషన్ కార్డులో పేర్లు ఉన్నవారంతా ఈ కేవైసీ పూర్తి చేసుకుంటే.. కేవలం అర్హులు మాత్రమే నిత్యావసరాలు పొందొచ్చు. వాస్తవానికి ప్రభుత్వం రెండు నెలలుగా అవగాహన కల్పిస్తున్నా.. ఇంకా చాలామంది ఈ ప్రక్రియన పూర్తి చేయలేదు. ఈ నెలాఖరుతో గడువు ముగియనుండటంతో అర్హులంతా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని సూచిస్తున్నారు అధికారులు. వివిధ జిల్లాల నుంచి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు అక్కడే ఉంటున్నారు. అలా వలస వెళ్లిన వారు రెండు, మూడు నెలలకు ఒకసారి వచ్చి రేషన్ సరుకులు తీసుకుంటున్నారు. అయితే వీరిలో కుటుంబాల్లో చాలామంది ఈ కేవైసీ చేయలేదంటున్నారు. అలాగే ఇతర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులతో పాటుగా కొందరికి చేతి వేళ్లు అరిగిపోయి ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేకపోయారు. అందుకే రేషన్ కార్డులో ఉండే ప్రతి సభ్యుడు ఈ కేవైసీ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అప్పుడు అందరి డేటా అందుబాటులో ఉంటుందంటున్నారు.అంతేకాదు ప్రభుత్వం త్వరలోనే అర్హులకు కొత్త రేషన్‌కార్డులు జారీ చేసే ప్రక్రియ చేపట్టాలని భావిస్తోంది. అలాగే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఈ కేవైసీ చేస్తున్నారు. అయితే సొంత ఊళ్లకు దూరంగా ఉన్నవారు.. రాష్ట్రంలో ఎక్కడైనా ఈ కేవైసీ చేసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు అధికారులు. రేషన్ షాపులు, మీసేవ, ఆధార్ కేంద్రాల్లోనూ ఈ కేవైసీని నమోదు చేయించుకోవచ్చని.. పిల్లలకు సంబంధించి ఆధార్ కేంద్రాల్లో అప్‌డేట్ చేస్తే సరిపోతుందంటున్నారు. ఈ నెల 31 వరకు అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి ఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని కోరుతున్నారు.ఈ కేవైసీతో రాబోయే రోజుల్లో ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం కొత్త కార్డుల మంజూరు చేయడంతో పాటుగా కార్డులోని కుటుంబ సభ్యుల పేర్లు, చిన్నారుల పేర్ల నమోదును కూడా చేయనుంది.ప్రభుత్వ పథకాలకు సంబంధించి రేషన్‌కార్డు ఆధారంగా లబ్ధి చేకూరేందుకు ఈ-కేవైసీ ఉపయోగపడుతుంది అంటున్నారు అధికారులు.

# మాజీ మంత్రి కొడాలి నానికి అస్వస్థత.. హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో ట్రీట్మెంట్



అమరావతి : ఏపీ మాజీ మంత్రి కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. కొడాలి నాని హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. అక్కడ పలు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ట్రీట్మెంట్ అందిస్తున్నారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. కొడాలి నానికి సంబంధించిన హెల్త్ అప్డేట్ తెలియాల్సి ఉంది. కొడాలి నాని ఆరోగ్యంపై వైఎస్సార్‌సీపీ నేతలుకూడా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యతో ఇబ్బందిపడుతున్నట్లు తెలుస్తోంది. ఆయన ఆరోగ్య నిలకడగానే ఉందని.. ఎలాంటి ఇబ్బంది లేదని చెబుతున్నారు. డాక్టర్లు ఆయనకు వైద్యాన్ని అందిస్తున్నారు.. కొడాలి నాని ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే కొడాలి నానికి గుండె సంబంధింత సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించినట్లు తెలుస్తోంది.కొడాలి నాని కొంతకాలంగా హైదరాబాద్‌లోనే ఉంటున్నట్లు తెలుస్తోంది.. ఆయన అస్వస్థతకు గురికావడంతో వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించినట్లు చెబుతున్నారు. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారని తెలియడంతో వైఎస్సార్‌సీపీ నేతలు ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కొడాలి నాని గుడివాడ నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు.. ఇటీవల వల్లభనేని వంశీ అరెస్టైన తర్వాత విజయవాడ జైలుకు తరలించగా.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వంశీని పరామర్శించేందుకు వచ్చారు. ఆ సమయంలో కొడాలి నాని జైలు దగ్గరకు జగన్‌తో కలిసి వచ్చారు. అలాగే గుంటూరు మిర్చియార్డుకు వైఎస్ జగన్ వచ్చిన సమయంలో కూడా నాని అక్కడికి వచ్చారు. ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొడాలి నానిపై కూడా కేసులు నమోదయ్యాయి.. అలాగే ఆయన అనుచరులు పలువుర్ని కొన్ని కేసుల్లో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుల అంశంపై కొడాలి నాని స్పందించారు.. మూడు కాకపోతే కాకపోతే 30 కేసులు పెట్టుకోమనండి అంటూ కౌంటరిచ్చారు.. కేసులకు భయపడేది లేదన్నారు. తమకు లాయర్లు ఉన్నారంటూ సెటైర్లు పేల్చారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరంటూ మీడియా ప్రతినిధులు అడిగారు.. ప్రజలు ఎమ్మెల్యే ఉద్యోగం పీకేశాక తాము ఏం మాట్లాడతామని.. ఉద్యోగం పీకేసిన తర్వాత యాక్టివ్‌గా ఉండలేం అంటూ సమాధానం ఇచ్చారు. రెడ్ బుక్‌లో తన పేరు ఉందో లేదో తనకు తెలియదని.. ఆ బుక్కుల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# ఆ ఊరిలో రాత్రైందంటే అదో మాదిరి శబ్దాలు.. దెబ్బకు ఇళ్లల్లోకి పరుగో పరుగు

అమరావతి : దండయాత్ర ఇది దయాగాడి దండయాత్ర అన్నట్టుగానే ఉందంట అక్కడ ఆ పురుగుల దాడి. అలా ఇలా కాదు ఊరు ఊరంతా కమ్మేసి జనంపై ముప్పెట దాడి చేస్తున్నాయంట ఆ పురుగులు. చంటి పిల్లలు తాగే పాలనుండి మొదలు తినే తిండి దాక ఎందులో చూసినా పురుగులే దర్శనమిస్తున్నాయంట. సాయంత్రం అయిదంటే చాలు పురుగుల గోల పడలేక నిద్ర లేని రాత్రులు అనుభవిస్తున్నారంట అక్కడి గ్రామస్తులు. ఇళ్లు నిండా పురుగులే, బట్టల మీద పురుగులే , చివరకి ఒండిపై పాకేసి.. నెత్తి నిండా కమ్మేసి నరకం చూపిస్తున్నాయంట. పడుకోనివ్వను.. కూర్చోనివ్వవు.. ఒక్క మాటలో చెప్పాలంటే అసలు ఊర్లోనే ఉండనివ్వవు అన్నంతగా ఇబ్బంది పెడుతున్నాయంట. బాబోయ్ ఈ పురుగుల గోల పడలేకపోతున్నాం వీటి నుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభో అంటూ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో ఇక ఇలా అయితే కుదరదంటూ ఆందోళనకు దిగారు ఆ గ్రామస్తులు. ఆ పురుగుల దాడులేంటి ప్రజల తిప్పలేంటి తెలుసుకోవాలంటే ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లాల్సిందే.ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామస్తుల కష్టం ఇది. ఒకరిదో ఇద్దరిదో కాదు ఊరందరిది ఒకటే కష్టం. లక్క పురుగుల దండయాత్ర కష్టం. ప్రతి రోజు సాయంత్రం ఆరు దాటిందే చాలు కొల్హారి గ్రామంపై దయాగాడి దండయాత్ర అన్న తీరున లక్క పురుగులు ముప్పెట దాడి చేస్తున్నాయి. తినే అన్నం , తాగే నీళ్లు , చివరికి ఇంట్లోని సామాన్లు , నిత్యవసర సరుకులపై వాలి ముప్పు తిప్పలు పెడుతున్నాయి. పురుగుల దాడితో మూడు నెలలుగా గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఇక ఈపురుగులతో వేగలేం అంటూ ఏకంగా ఆందోళనకు దిగారు గ్రామస్తులు.గత ఏడాది రైతుల నుంచి కొనుగోలు చేసిన జొన్నలను కొల్హారీ గ్రామం వద్ద గోదాంలో నిల్వ చేశారు మార్క్ ఫెడ్ అధికారులు. ఏడాది నుంచి గోదాంలోనే జొన్నలు నిల్వ ఉండటంతో జొన్నలకు పురుగులు పట్టాయి. అధికారులు పురుగుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పురుగుల తీవ్రత పెరిగింది. గోదాంకు సమీపంలోనే గృహ సముదాయాలు ఉండటంతో సాయంత్రం గోదాం నుండి పెద్ద ఎత్తున ఊరి మీద పడుతున్నాయి పురుగులు. పురుగుల నుండి తమకు విముక్తికలిగించాలంటూ బాధిత గ్రామస్తులు ఏకంగా కలెక్టర్ కే మొరపెట్టుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన మార్క్ పెడ్ అధికారులు గోదాం ను పరిశీలించి పురుగుల సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన అధికారులు గోదాం నుంచి పురుగులు పట్టిన జొన్నలను తీసేస్తామని కొల్హారి వాసులకు తెలిపారు. రెండు మూడు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకపోతే గ్రామస్తులతో కలిసి గోదాం ను ముట్టడిస్తామని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు గ్రామస్తులు.గ్రామంలో ఉన్న మార్క్ ఫెడ్ కు సంబంధించిన రెండు భారీ గోదాముల్లో 4 వేల 500 టన్నుల జొన్నలు గోదాంలో ఏడాదికి పైగా నిల్వ ఉన్నాయని.. వాటిని అధికారులు పట్టించుకున్న పాపాన పోకపోవడంతో జొన్నలకు పెద్ద



మొత్తంలో పురుగులు పట్టి ఆ పురుగులే ఇప్పుడు మాకిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నాయని చెపుతున్నారు కొల్హారి గ్రామస్తులు.

# ఇంటర్ విద్యార్థులకు బిగ్ అప్‌డేట్.. ఫలితాల విడుదల ఎప్పుడంటే?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుం ది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# వరంగల్ నడిబోడ్డున బాంబు పేలుడు! ఉలిక్కి పడిన నగర జనం



హైదరాబాద్: వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అకస్మాత్తుగా పేలిన డిటోనేటర్ స్థానికులందరూ ఉలిక్కిపడేలా చేసింది. బస్టాండ్ నిర్మాణంలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా పేల్చిన డిటోనేటర్ ఈ ప్రమాదానికి కారణమైంది. బండరాళ్లు ఎగిరిపడి ఆర్టీసీ బస్సుపై పడి అద్దాలు పగిలాయి. అయితే ప్రమాద సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపరిపీల్చుకున్నారు. కానీ, పేలుడుపై పోలీసులు విచారణ చేపట్టారు. వరంగల్ నగరం నడిబొడ్డున ఈ ప్రమాదం జరిగింది. మోడల్ బస్టాండ్ నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు, అధికారుల ఇష్టారాజ్యం ప్రమాదాలకు కారణంగా మారుతుంది. పిల్లర్ల నిర్మాణం కోసం గుంతలు తీస్తుండగా భూమిలో బండరాళ్లు అడ్డుపడ్డాయి.బండరాళ్లను తొలగించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా డిటోనేటర్లు పెట్టీ పేలుళ్లు జరిపారు. పేలుడు ధాటికి రాళ్ళు ఎగిరి చెల్లా చెదురుగా పడ్డాయి. ఓ బండరాయి పక్కనే ఉన్న బస్సుపై పడి అద్దాలు ధ్వంసం అయ్యాయి. అది భూపాలపల్లి డిపోకు చెందిన బస్సుగా తెలుస్తోంది. బస్సుపై హఠాత్తుగా బండరాళ్లు పడడంతో అందులో ప్రయాణికులు అంతా భయభ్రాంతులకు గురయ్యారు. అయితే రాళు వచ్చి పడటంతో బస్సులో ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాత ఆలస్యంగా తేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. డిటోనేటర్లు ఎక్కడి నుండి వచ్చాయి? ఎవరు పేల్చారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్కసారి ఆట మొదలుపెడితే జీవితం మటాషే..! ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్



హైదరాబాద్ : బీకేర్ ఫుల్ బ్రదరూ.. బెట్టింగ్‌తో పెట్టుకుంటే పోతారు..! సర్వనాశనం అయిపోతారు..! అని పదేపదే హెచ్చరిస్తున్నా పట్టించుకోకపోతే ఎలా..? వద్దురా బాబూ అని ఎంత మొత్తకున్నా వినకుండా బతుకులతో పందేలేస్తూ.. నేరగాళ్లను పెంచి పోషిస్తూనే ఉంటారా..? లక్కీ భాస్కర్ సంగతి దేవుడెరుగూ.. కన్నవాళ్లకు కడుపుకోత మిగిలిస్తూనే ఉంటారా..? లేటెస్ట్‌గా బెట్టింగ్ భూతానికి సోమేశ్ అనే యువకుడు బలయ్యాడు. బెట్టింగ్ యాప్స్ ఎంతలా వేధిస్తారో చెప్పాడు. ఒక్కసారి ఆటలోకి ఎంటరైతే.. జీవితం ఎలా క్లోజ్ అవుతుందో తన చావుతో తెలిసేలా చేశాడు.ఈజీమనీ వేటలో బెట్టింగ్‌కి అడిక్ట్ అవుతున్నారు. లక్కు కలిసి వస్తుందనే ఆశతో లక్షల రూపాయలు బెట్టింగ్‌లకు తగలేస్తున్నారు. ఉన్నతోద్యోగుల నుంచి రోజుకూలీల వరకు, గృహిణుల నుంచి విద్యార్థుల వరకు చాలామంది ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలవుతున్నారు. కన్నవారు, కట్టుకున్నవారు, కడుపున పుట్టినవారిని అనాథలను చేసి చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక పట్టణాలూ పల్లెల్లోనూ ఆన్‌లైన్ జూదక్రీడలకు సామాన్య జనజీవనం ఛిద్రమవుతోంది. లేటెస్ట్‌గా మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24ఏళ్ల సోమేష్ బెట్టింగ్‌కి బానిసై.. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు.గతకొన్నిరోజులుగా బెట్టింగ్ యాప్‌లపై తెలుగు రాష్ట్రాల్లో రచ్చరచ్చ జరుగుతోంది. వద్దురా నాయనా బెట్టింగుల జోలికెళ్లొందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూనే ఉన్నారు. బెట్టింగ్ భూతానికి బలికావొద్దంటూ ప్రకటనలిస్తున్నారు. అంత చేస్తున్నా.. సోమేష్‌లాంటి వాళ్లు చనిపోవడం దారుణమనే చెప్పాలి. అయితే సోమేష్ బెట్టింగ్‌లో మొదటిసారి డబ్బు పోగొట్టుకుని చనిపోలేదు. గతంలో బెట్టింగులు పెట్టి అప్పులైతే.. కుటుంబమే బయటపడేసింది. కానీ ఆ యాప్‌లు మాత్రం సోమేష్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. ఎంతలా అంటే.. మైండ్ కరాబ్ చేసేంతలా..! బెట్టింగ్ పెట్టకపోతే మానసికంగా కుంగిపోయేంతలా బానిసను చేశాయి బెట్టింగ్ యాప్స్.

**ఎంత కంట్రోల్ చేసుకుంటున్నా మైండ్ సెట్ కావడంలేదు..**

ఎంత కంట్రోల్ చేసుకుంటున్నా మైండ్ సెట్ కావడంలేదన్నది చనిపోయే ముందు సోమేష్ కుమార్ ఆవేదన. మనుషుల్ని ఎంతలా మానసికంగా కుంగదీస్తున్నాయో, ఎలా బానిసల్ని చేస్తున్నాయో సోమేష్ స్టేటస్ చూస్తే తెలుస్తుంది.అంతేకాదు చనిపోయే ముందు ఫ్రెండ్‌తో ఫోన్‌లో మాట్లాడిన సోమేశ్ ఇదే విషయాన్ని చెప్పాడు. బెట్టింగ్ నుంచి బయటపడేందుకు ఎంత ప్రయత్నించినా వల్ల కావట్లేదన్నాడు.చూశారుగా ఇంతలా ఓ మనిషిని వేధిస్తూ, వెంటాడుతూ, ప్రాణాలు తీసుకుంటున్నాయి బెట్టింగ్ యాప్స్. ఇక కొడుకు మరణంతో కుంగిపోయిన సోమేష్ తల్లి కన్నీళ్లతో మాట్లాడిన మాటలు ఆలోచింపజేస్తున్నాయి. అటు ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నాయ్.మొత్తంగా.. కష్టపడకుండానే కాసులు కూడబెట్టాలన్న అత్యాశే మనిషిని జూదంవైపు నెడుతుంది. ఒక్కసారి అటువైపు వెళ్లారా జీవితాలనే ఛిదిమేస్తోంది. ఇలా బెట్టింగ్ వ్యసనాలతో సర్వనా శనమైన కుటుంబాల దయనీయ గాథలెన్నో ఊరూరా వినపడుతున్నాయి. సో బీర్ కేర్. బెట్టింగుల జోలికి వెళ్లకండి. బెట్టింగులు ఆడుతున్నవారు ఇకనైనా మారండి.

# తీర్పులిచ్చే జడ్జిలే తప్పు చేస్తే.. వారిని తొలగించడం ఎలా..? ఏం చేయాల్సి ఉంటుంది..

న్యూఢిల్లీ : సమాజంలో తప్పు చేసినవారికి న్యాయమూర్తులు శిక్ష విధిస్తారు. మరి ఆ న్యాయమూర్తే తప్పు చేస్తే? ఇప్పుడు ఇదే ప్రశ్న దేశవ్యాప్తంగా పలువురి మదిలో మెదులుతోంది. ఇందుక్కారణం దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టల వ్యవహారం. ఆయన ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదం దేశంలో కొత్త చిచ్చు రాజేసింది. అదిప్పుడు న్యాయవ్యవస్థ ప్రతిష్టకే మచ్చ తెచ్చిపెట్టింది. ఆ కరెన్సీ కట్టలు తనవి కాదంటూ జస్టిస్ వర్మ చెబుతున్నప్పటికీ.. అసలు నిజం ఏంటో తెలియాలంటే విచారణ జరిపించాల్సిందే అన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. న్యాయవ్యవస్థలో భాగమైన అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ సైతం వర్మ తీరుపై సందేహాలు లేవనెత్తుతూ విచారణకు డిమాండ్ చేస్తోంది. కానీ సుప్రీంకోర్టు కొలీజియం మాత్రం తమ సహచరుడిని కాపాడే ప్రయత్నం చేస్తోందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరి తప్పు చేసిన న్యాయమూర్తులకు శిక్ష ఉండదా? ఆ పదవి నుంచి తొలగించాలంటే ఏం చేయాల్సి ఉంటుంది? రాజ్యాంగం, చట్టాలు ఏం చెబుతున్నాయి



**జడ్జిని తొలగించాలంటే అభిశంసన ఒక్కటే మార్గం**

చట్టాలను రూపొందించే ప్రజా ప్రతినిధులు తప్పు చేస్తే ప్రజలు తదుపరి ఎన్నికల్లో ఓటు ద్వారా శిక్షించే వెసులుబాటు ఉంది. లోక్‌పాల్, సీబీఐ, ఈడీ, ఇన్‌కం ట్యాక్స్ వంటి దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఆలిండియా సర్వీస్ అధికారులను శిక్షించేందుకు కూడా వ్యవస్థలు ఉన్నాయి. వారిని సర్వీసు నుంచి తొలగించేందుకు ఆస్కారం ఉంది. కానీ దేశంలో సర్వోన్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో న్యాయమూర్తులను తొలగించడానికి ఉన్న ఏకైక మార్గం అభిశంసన ఒక్కటే. అయితే ఇదేమంత ఆషామాషీ వ్యవహారం కాదు.సుప్రీంకోర్టు జడ్జిలపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టి, పదవి నుంచి తొలగించాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, హైకోర్టు జడ్జిలను తొలగించాలంటే ఆర్టికల్ 218 ప్రకారం చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. రాజ్యాంగంతో పాటు 1968 నాటి "జడ్జెస్ ఎంక్వైరీ యాక్ట్" లోనూ నిబంధనలు పొందుపరిచి ఉన్నాయి. వాటి ప్రకారం ఒక జడ్జిని తొలగించాలంటే లోక్‌సభలో కనీసం 100 మంది ఎంపీలు, రాజ్యసభలో కనీసం 50 మంది ఎంపీలు సంతకం చేసి అభిశంసన తీర్మానానికి నోటీసులను అందజేయాల్సి ఉంటుంది. ఈ నోటీసులు అందుకున్న రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్ వాటిపై నేరుగా చర్చ జరిపేందుకు ఆస్కారం లేదు. జడ్జి ఎదుర్కొంటున్న ఆరోపణలపై ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపించాల్సి ఉంటుంది. ఆ కమిటీ విచారణలో జడ్జిపై ఉన్న ఆరోపణలు నిజమేనని తేలితే అప్పుడు సభలో అభిశంసన తీర్మానాన్ని స్వీకరిస్తారు. తద్వారా చర్చ జరుగుతుంది. ఈ తీర్మానం పాసవ్వాలంటే సాధారణ మెజారిటీ సరిపోదు.

**తీర్మానాన్ని ఎంతమంది ఆమోదించాలి?**

బిల్లులు, తీర్మానాలు సాధారణ మెజారిటీతో పాసవుతాయి. అంటే సభలో ఆ సమయానికి ఉన్న సభ్యుల్లో సగం కంటే ఒక్క ఓటు ఎక్కువ ఉన్నా సరిపోతుంది. కానీ అభిశంసన తీర్మానం విషయంలో అలా కాదు. ఇందుకోసం స్పెషల్ మెజారిటీ ఉండాల్సిందే. అంటే మొత్తం సభలోని సభ్యుల సంఖ్యలో సగం కంటే ఎక్కువ మంది తీర్మానానికి అనుకూలంగా ఉండాలి. ఆ సంఖ్య సభలో ఆ సమయానికి ఉన్న సభ్యుల్లో మూడింట రెండొంతుల కంటే తక్కువ కాకుండా ఉండాలి.ఈ సంఖ్యాబలంతో (స్పెషల్ మెజారిటీతో) లోక్‌సభలో పాసైన తీర్మానాన్ని రెండో సభ (రాజ్యసభ)కు పంపించాల్సి ఉంటుంది. ఆ సభలోనూ స్పెషల్ మెజారిటీతో పాస్ అయితేనే అభిశంసన తీర్మానం పాస్ అయినట్టు లెక్క. అంతటితో జడ్జిని తొలగించేసినట్టు కాదు. ఆ తీర్మానాన్ని ఆధారం చేసుకుని రాష్ట్రపతికి ప్రతిపాదిస్తే.. రాష్ట్రపతి ఉత్తర్వులతో జడ్జిని పదవి నుంచి తొలగించే ప్రక్రియ పూర్తవుతుంది. అంటే.. ఇదంతా జరగాలంటే పార్లమెంట్ ఉభయసభల్లో దాదాపు ఏకాభిప్రాయం ఉంటేనే ఇది సాధ్యపడుతుంది.

**అఖిలపక్ష భేటీ అందుకేనా?**

కరెన్సీ కట్టల వ్యవహారంపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ సహా పలు పార్టీల నేతలు పార్లమెంటులో వాయిదా తీర్మానం నోటీసులు ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ కూడా చాలా మంది ఆ జడ్జిని తొలగించాలని డిమాండ్ కూడా చేశారు. ఈ పరిస్థితుల్లో భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కడ్ అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో దేశంలో సరికొత్త చర్చకు తెరలేపినట్టయింది. మంగళవారం (మార్చి 25న) జరిగిన ఈ సమావేశానికి హాజరైన వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు.. తమ పార్టీ అధినేతను సంప్రదించి వైఖరి తెలియజేస్తామని చెప్పారు. దీంతో మరోసారి అఖిలపక్షాన్ని సమావేశపరచాలని రాజ్యసభ ఛైర్మన్ ధన్కడ్ నిర్ణయించారు. ఏకాభిప్రాయం లేదా మెజారిటీ పార్టీల అభిప్రాయానికి అనుగుణంగా అభిశంసనకు పార్లమెంట్ సిద్ధమవుతున్నట్టు ఈ చర్చలను బట్టి తెలుస్తోంది.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

# Did Kodali Nani Suffer A Heart Attack? Former Minister Sudden Hospitalisation Sparks Concern



Former minister and YSR Congress Party (YSRCP) leader Kodali Nani has reportedly been admitted to AIG Hospital in Hyderabad. According to reports, he was rushed to the hospital after experiencing severe abdominal pain.A team of doctors is currently treating Nani, but there has been no official confirmation regarding his health status. While initial reports suggest he was admitted due to a gastric issue, doctors are also examining heart-related concerns based on his medical history. Former minister and YSR Congress Party YSRCP leader Kodali Nani Speculation is rife on social media, with some reports claiming that Nani may have suffered heart complications. However, pro-YSRCP media outlet Sakshi has not covered the news, adding to the uncertainty.So far, neither Nani's family nor the hospital management has issued an official statement. Further updates on his condition are awaited.

# AIADMK's Palaniswami Meets Shah Amid Talks About Revival Of Party's Alliance With BJP



AIADMK general secretary and former Tamil Nadu chief minister Edappadi K Palaniswami met Union Home Minister Amit Shah at his residence on Tuesday, amid talks that his party might revive its alliance with the BJP ahead of the assembly polls in the state. Sources said the AIADMK leader discussed a host of issues, including the alleged imposition of Hindi in Tamil Nadu, with Shah and conveyed his party's views on them. The AIADMK, the main opposition party in Tamil Nadu, snapped ties with the BJP in September 2023 in the run-up to the 2024 Lok Sabha polls following some differences with the saffron party's state leadership.Palaniswami Meets Amit Shah The move came after senior AIADMK leaders called on BJP chief J P Nadda here and apprised him about the situation arising out of Tamil Nadu BJP chief K Annamalai's aggressive style of politics.AIADMK leaders had also sought Annamalai's apology over his remark on Dravidian stalwart C N Annadurai or that he be replaced. Annamalai has dialled down his criticism of the AIADMK for some time.There is a view that if the AIADMK and the BJP revive their alliance, they will put up a strong challenge to the ruling DMK-led INDIA bloc in the state. The AIADMK has seen erosion of its vote share over the years.

# Kunal Kamra Summoned by Mumbai Police Over 'Defamatory' Remarks Against Eknath Shinde

Mumbai's Khar Police have summoned comedian Kunal Kamra over his remarks on Maharashtra Deputy Chief Minister Eknath Shinde. As Kamra is currently outside Maharashtra, the police have also sent the summons via WhatsApp, asking him to record his statement at 11 AM.The summons comes a day after Kamra released a statement on social media, making it clear that he would not apologize for his act. Responding to the backlash over his YouTube video, Kamra asserted that entertainment venues are merely platforms and should not be held responsible for his content."An entertainment venue is just a platform for various performances. Habitat (or any other venue) is not responsible for my comedy, nor does it control what I say. Neither does any political party. Attacking a venue for a comedian's words is as irrational as overturning a tomato truck because you disliked your butter chicken," he said in his statement.Kamra also hit back at political leaders who threatened him, stating that the inability to take a joke does not alter his right to free speech. He emphasized that his comments were not illegal."Our right to freedom of speech is not just for praising the powerful and the wealthy, despite what today's media might suggest. Your inability to handle a joke at a public figure's expense does not change my right to express myself. As far as I know, making fun of politicians and our political circus is not against the law," he added.Kamra further stated that he is willing to cooperate with the police but questioned whether the law would be applied equally to those who resorted to vandalism in response to his joke.Kamra's stand-up special, in which he mocked Eknath Shinde, has sparked political outrage. While the controversy has led to vandalism at the Mumbai venue where the show was filmed, several p oliticians, including Samajwadi Party MP Jaya Bachchan and Shiv Sena (UBT) leaders, have defended Kamra's right to free expression and condemned the attack.

# Is Nayanthara Upset On Mookuthi Amman 2 Set? Here's What Khushbu Said



Director Sundar C, fresh off the success of his Tamil blockbuster Mada Gada Raja, is currently working on the much-anticipated Mookuthi Amman 2, with Nayanthara returning in the titular role.Recently, reports surfaced claiming that Nayanthara was upset over an assistant director's behavior on set. However, producer and actress Khushbu Sundar took to social media to dismiss the speculation, assuring fans that all was well with the project."To all well-wishers of Sundar C sir, too many baseless rumors are floating around Mookuthi Amman 2. Rest assured, the shoot is progressing smoothly as planned. Sundar is a no-nonsense person, and Nayanthara is a dedicated professional who has consistently proved her worth. We are delighted to have her reprise her role. These rumors are nothing more than 'drishti edutha maadhiri'-everything happens for good. Your goodwill, blessings, and love mean everything to us. Thank you for your constant support. Sit back and look forward to another blockbuster from the King of Entertainment," she wrote.The film, a fantasy comedy, boasts an impressive cast, including Regina Cassandra, Meena, Abhinaya, Duniya Vijay, and Yogi Babu in pivotal roles. Produced by Ishari K. Ganesh, Khushbu Sundar, and Vignesh Shivan, with music composed by Hiphop Tamizha, Mookuthi Amman 2 is currently in production, with the release date yet to be announced.

# Supreme Court Stays Allahabad HC Order on Rape Definition, Calls It 'Insensitive'



File photo

The Supreme Court on Wednesday stayed the observations made in an order of the Allahabad High Court which said mere grabbing of the breast and pulling the string of a 'pyjama' do not amount to offence of rape.A bench of Justices B R Gavai and Augustine George Masih observed it was pained to say that some of the observations made in the high court order depicted total insensitiveness and an inhuman approach.The bench issued notice to the Centre, Uttar Pradesh government and others seeking their responses in the suo motu proceedings initiated over the high court's March 17 order.The high court on March 17 ruled that mere grabbing of the breast and pulling the 'pyjama' string do not amount to offence of rape but such offence falls under the ambit of assault or use of criminal force against any woman with the intent to disrobe or compel her to be naked.The order was passed by Justice Ram Manohar Narayan Mishra on a revision petition filed by two persons who moved the court, challenging the order of a special judge of Kasganj by which the court had summoned them under section 376 (rape) of the Indian Penal Code apart from other sections.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Kunamneni Urges Labor Reforms for IT Employees



The MLA from Kothagudem, Kunamneni Sambasiva Rao, has raised significant concerns in the Telangana state assembly regarding the strenuous work conditions faced by IT employees in Hyderabad. Highlighting the adverse effects of long work hours, Kunamneni has called for immediate action to safeguard the well-being of these workers. His questions to the government included inquiries about the application of labor laws to IT professionals, their work hours, retirement benefits, and other legal entitlements. This move by Kunamneni shines a spotlight on the pressing need for legislative reforms in the IT sector.The demands made by Kunamneni Sambasiva Rao have stirred a conversation around the welfare of IT employees, amidst the backdrop of industry leaders endorsing extended work hours. Notably, personalities such as Narayana Murthy of Infosys, L&T Chairman S.N. Subrahma nyam, and former Niti Ayog CEO Amitabh Kant have been advocates for longer working hours in the tech industry. This has led to the normalization of 70 to 80-hour workweeks among tech employees, who reluctantly comply with such demanding schedules. Kunamneni's intervention, therefore, emerges as a crucial call for reassessment of work-life balance and labor practices within the sector.Kunamneni's critique extends to the exploitation he perceives within the tech industry, where companies benefit from the "prime youth, energy, and intelligence" of their employees, accumulating substantial profits. He paints a grim picture of the physical and social toll this takes on individuals, including early onset of age-related ailments and a lack of quality family time. The MLA's comments underscore a growing concern over the sustainability of such work practices and the urgent need for protective measu res."The companies are looting their prime youth, energy, and intelligence and are earning lakhs of crores. As a result, these employees are becoming old with joint and back pains at an early age of 50. They are unable to spend time with their parents, spouses can't go out and watch a movie or play with their children," Kunamneni articulated. His observations reveal a disturbing trend of deteriorating health among IT workers and a significant decline in their quality of life owing to overwhelming work commitments.Furthermore, Kunamneni lamented the loss of personal time for IT employees, noting that their work schedules have encroached upon weekends and disrupted the natural distinction between night and day. "These IT employees do not know what a night or day looks like. Even their weekends are robbed in the name of work from home," he remarked. This statement not only highlights the excessive demands placed on workers but also the blurring lines between professional and personal life in the current work-from-home culture.To address these issues, Kunamneni advocated for the enactment of strict laws and regulations aimed at preventing the exploitation of IT employees. He emphasized the need for the application of all labor laws to the IT sector and the creation of new legislation tailored to the unique needs of these workers. "There must be a regulation on this. All labour laws must be applied to them, and new laws must be formulated for their welfare," he asserted. This call to action seeks to ensure better working conditions and a fairer treatment of IT employees in Telangana and beyond.In conclusion, the concerns raised by Kunamneni Sambasiva Rao in the Telangana state assembly highlight the pressing need for legislative intervention in the IT industry. With prominent figures advocating for longer work hours, the well-being of IT employees has come under threat, leading to adverse health effects and a diminished quality of life. Kunamneni's demand for the application of labor laws and the formulation of new regulations serves as a crucial step towards safeguarding the rights and welfare of IT professionals.

# Indian female student targeted by Canadian Man




I’m While it is common for Indian students to travel abroad for higher studies and in pursuit of better employment opportunities, there are several incidents that are happening in foreign countries. Once incident has happened now as an Indian female student was targeted by a Canadian local and this video is now going viral on social media.A shocking incident happened in Canada recently where a man attacked a young woman at the Bow Valley College Train Station in Calgary. A video shows the man walking up to her and suddenly pushing her hard. She fell dangerously close to the train tracks. People standing nearby saw what happened but did not help. The identity of the woman is not confirmed yet.This is not the first time such an attack has happened. In December 2024, Simranjit Kaur, a 23-year-old Indian student from Haryana, was killed in her rented home in Surrey, Canada. Another Indian student was also badly injured in the same attack.In November 2024, Arshdeep Singh, a 22-year-old Indian student in Brampton, was arrested. He pretended to be a rideshare driver and was accused of sexually assaulting several women.In September 2023, a 17-year-old Sikh student in British Columbia was attacked. Another teenager assaulted him and sprayed him with bear spray after he got off a bus.These incidents show that Indian students in Canada need to be careful. They should always be aware of their surroundings and avoid dangerous areas in order to avoid any further conflicts. It is advised that should report any suspicious activity to the police. It is also important for local authorities to ensure the safety of international students living in Canada.

# India-China Diplomats Meet In Beijing, Review Situation Along LAC



In a significant diplomatic engagement, India and China have initiated nuanced discussions aimed at addressing the long-standing complexities surrounding the Line of Actual Control (LAC), signaling a potential thaw in their historically turbulent border relations.

A Measured Diplomatic Approach

The Ministry of External Affairs (MEA) revealed that both nations have mutually agreed to intensify preparations for an upcoming meeting of Special Representatives. This strategic dialogue represents a calculated effort to transform previous diplomatic resolutions into tangible actions, demonstrating a commitment to de-escalating regional tensions.The India-China border relationship has been fraught with challenges, most notably the 2020 Galwan Valley clash that resulted in the first deadly confrontation between the two nations in decades. During this incident, 20 Indian soldiers and an undisclosed number of Chinese troops lost their lives in a brutal hand-to-hand combat, dramatically escalating bilateral tensions.

Previous controversies have included:

- Multiple military standoffs in disputed territories
- Repeated intrusions across the undefined border
- Strategic infrastructure development near border regions
- Geopolitical tensions related to territorial claims in Ladakh and Arunachal Pradesh

Current Diplomatic Trajectory

By agreeing to substantial preparatory measures for the upcoming Special Representatives meeting, India and China are signaling a pragmatic approach to managing their complex border dynamics. The discussions aim to explore comprehensive strategies that could potentially mitigate long-standing disputes and establish more stable communication channels.

Implications for Regional Stability

This diplomatic initiative reflects a sophisticated understanding that bilateral tensions can be more effectively managed through dialogue rather than military posturing. The mutual consent to engage constructively suggests a recognition of the potential consequences of prolonged confrontation.

# Tragic Death in Telangana Linked to Online Betting Losses During IPL



The tragic loss of a young man's life in Telangana has cast a shadow over the excitement of the IPL season, serving as a somber reminder of the dangers associated with online betting. Somesh, a 29-year-old from Gundla Pochampally, reportedly took his own life on a railway track in Goudavelli after incurring a substantial financial loss of ?2 lakh through online cricket betting. This incident, detailed in a police complaint filed by his grieving parents, highlights the severe consequences of gambling. Previously, Somesh had also lost ?1 lakh, exacerbating his financial woes.The allure of quick money through betting on cricket matches is often irresistible for many, despite widespread warnings and the clear risks involved. This year's IPL season has once again brought this issue to the forefront, with Somesh's story underscoring the potentially devastating outcomes. He reportedly drained his family's savings, funds that were intended for his sister's marriage, plunging not only himself but also his loved ones into despair. His decision to end his life on a train track is a stark indication of the profound impact gambling losses can have on individuals and their families.Somesh's tragic end is a cautionary tale that highlights the darker side of the betting frenzy that accompanies the IPL season every year. It's a reminder of the importance of resisting the temptation to engage in such risky activities. The losses incurred by Somesh, including the initial ?1 lakh followed by an additional ?2 lakh, culminated in irreversible consequences. This incident not only left his family facing financial ruin but also the irreplaceable loss of a loved one.










## శ్రేయస్ అయ్యర్ వారిలా స్వార్థపరుడు కాదు: అంబటి రాయుడు



వ్యక్తిగత రికార్డుల కోసం కాదు జట్టు కోసం ఆడేవాడే అసలైన నాయకుడని శ్రేయస్ నిరూపించాడు. 'ఇది టీమ్ గెమ్, నా సెంచరీ కోసం ఆలోచించొద్దు, నువ్వు ఆడు' అని తాజాగా జరిగిన గుజరాత్ టైటాన్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మ్యాచులో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్న మాటలు ప్రస్తుతం క్రీడా స్ఫూర్తిని చాటుతున్నాయి. ఈ క్రమంలోనే అతడిపై అంబటి రాయుడు ప్రశంసల వర్షం కురిపించాడు. ఇదే సమయంలో శ్రేయస్ తో పోలుస్తూ ముంబయికు చెందిన దిగ్గజ క్రికెటర్లపై సెటైర్లు వేశాడు!ముంబయి క్రికెటర్లు సాధారణంగా వ్యక్తిగత రికార్డు కోసం చూస్తారు, కానీ అయ్యర్ మాత్రం అలా చేయలేదని పేర్కొన్నాడు అంబటి రాయుడు. శ్రేయస్.. జట్టుకు తొలి ప్రాధాన్యత ఇవ్వడమనేది ఓ కొత్త మార్పు అని అన్నాడు. తాను చూసిన ముంబయి క్రికెటర్స్ లో ఇలాంటి ఆలోచన ధోరణి ఉన్న ప్లేయర్ ను చూడటం ఇదే తొలిసారి అన్ని చెప్పాడు."ముంబయి క్రికెటర్లు సాధారణంగా భారీ స్కోర్లు, సెంచరీలు చేయడానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. నాకు తెలిసి అయ్యర్ కూడా సెంచరీలు అనే పదమే ఎక్కువగా వింటూ పెరిగి ఉంటాడు. కానీ ముంబయి నుంచి వచ్చిన ఈ బ్యాటర్ వల్ల ఓ చిన్న మార్పు వచ్చింది. అతడు వ్యక్తిగత రికార్డు కోసం కాకుండా జట్టు కోసం నిజాయతీగా ఆటడం మంచి విషయం అని భావిస్తున్నాను. సాధారణంగా మీరో టీమ్ ప్లేయర్ అయినా, మీ సహచరుడు సెంచరీకి దగ్గరగా ఉన్నాడంటే స్ట్రైక్ ఇవ్వాలని అనుకుంటారు. ముఖ్యంగా తమ కెప్టెన్ అయితే వ్యక్తిగత రికార్డును సాధించాలని భావిస్తారు. కానీ ఓ సారథే స్వయంగా సెంచరీకి దగ్గరగా వచ్చాక కూడా తన శతకం గురించి ఆలోచించొద్దని అనడం, స్ట్రైక్ సహచరుడికి ఇవ్వడం అనేది గొప్ప విషయం. శ్రేయస్ అయ్యర్ ఎంత మంచి నాయకుడు అనేది దీని బట్టి అర్థమవుతోంది. పంజాబ్ జట్టుకు ఇలాంటి నాయకుడు ఉండటం చాలా ముఖ్యం." అని చెప్పుకొచ్చాడు.

## అతడి విషయంలో తప్పు చేసిన ఆర్సీబీ - ఆటాడేసుకుంటోన్న ఫ్యాన్స్!



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో గుజరాత్ టైటాన్స్‌పై పంజాబ్ కింగ్స్ గెలిచింది. హెూరాహెూరీగా సాగిన ఈ భారీ స్కోర్ల మ్యాచ్ ఛేదనలో టైటాన్స్ దీటుగానే స్పందించినా.. ఆఖర్లో ఓటమి తప్పలేదు. ఎందుకంటే ఈ మ్యాచులో పంబాజ్.. బ్యాటింగ్ తో పాటు చివరి ఓవర్లలో అద్భతుమైన బౌలింగ్ తో మ్యాచ్ ను కాపాడుకుంది. ఈ మ్యాచ్ విజయంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు బౌలింగ్ లో అర్షదీప్ సింగ్ కీలకంగా వ్యవహించారు. అయితే ఈ మ్యాచ్ ను పంజాబ్ వైపు మలుపు తిప్పింది హీరో మాత్రం వైశాఖ్ విజయ్ కుమార్. ఈ మ్యాచులో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన వైశాఖ్ విజయ్ కుమార్.. ఆఖర్లో తన బౌలింగ్?తో మ్యాచ్?ను మలుపుతిప్పి ఒక్క వికెట్ తీయకుండానే హీరోగా నిలిచాడు. అయితే ఇప్పుడతడు.. ఆర్సీబీకి తలనొప్పిగా మారాడు. అతడి కారణంగా ఆర్సీబీని ఫ్యాన్స్ తెగ ట్రోల్స్ చేస్తున్నారు. పంజాబ్ కింగ్స్ బౌలర్ వైశాఖ్ విజయ్?కుమార్.. గత రెండు సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. కానీ కర్ణాటకకు చెందిన ఈ బౌలర్ ను.. ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. కనీసం వేలంలో కూడా దక్కించుకోలేదు. దీంతో పంజాబ్ కింగ్స్ అతడిని దక్కించుకుంది. ఇప్పుడేమో అతడు అద్భుత ప్రదర్శనతో మ్యాచ్ విన్నింగ్ బౌలర్ గా మారాడు. అందుకే ఇంత అద్భుతమైన బౌలర్‌ను ఎలా వదిలేసుకున్నారంటూ కొందరు నెటిజన్లు ఆర్సీబీని తీవ్రంగా విమర్శిస్తున్నారు.కాగా, తాజాగా జరిగిన మ్యాచులో 15వ ఓవర్లో ఎంట్రీ ఇచ్చిన వైశాఖ్ విజయ్ కుమార్.. వైడ్ యార్కర్లతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. అస్సలు ఎక్కడ కూడా హిట్టింగ్ చేసే అవకాశం ఇవ్వలేదు. 15వ ఓవర్లో కేవలం 5 పరుగులే ఇచ్చి మ్యాచ్?ను పంజాబ్?వైపునకు తిప్పాడు. ఇక 17వ ఓవర్లోనూ మూడు వైడ్లు వేసినా.. ఐదు పరుగులే ఇచ్చాడు. 19వ ఓవర్లో వైశాఖ్ 18 పరుగులు ఇచ్చినప్పటికీ... కీలకమైన 15, 17 ఓవర్లలో చెరో ఐదు పరుగులే ఇచ్చి మ్యాచును పంజాబ్ వైపు తిప్పి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

# ఆ సినిమా బడ్జెట్ తగ్గించాల్సిందే!



కోలీవుడ్‌లో విభిన్న చిత్రాల దర్శకుడిగా పా రంజిత్‌కి పేరు ఉన్న విషయం తెల్సిందే. మద్రాస్, కబాలీ, కాలా వంటి విభిన్న చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన ఈ దర్శకుడు గత ఏడాది తంగలాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ప్రస్తుతం పా రంజిత్ కొత్త ప్రాజెక్ట్ పనిలో ఉన్నాడు. 2021లో 'సర్పట్ట పరంబారై' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సమయంలో కరోనా కారణంగా సినిమాను థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి డైరెక్ట్ ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్ చేశారు. అమెజాన్ ప్రైమ్‌లో డైరెక్ట్ స్ట్రీమింగ్ అయిన సర్పట్ట సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దర్శకుడిగా పా రంజిత్‌కి, హీరోగా ఆర్యకు మంచి పేరు తెచ్చి పెట్టిన విషయం తెల్సిందే. అందుకే ఆ సినిమాకు సీక్వెల్ చేయాలని హీరో, దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు.అప్పట్లో సర్పట్ట సినిమాను దాదాపు రూ.30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. అమెజాన్ ప్రైమ్ ద్వారా అంతకు మించి వచ్చినట్లు సమాచారం. ఇతర రైట్స్ ద్వారా మరింతగానే సినిమా దక్కించుకుంది. అందుకే పా రంజిత్ సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేశాడు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ చివరి దశకు చేరుకుంది. ఆర్య హీరోగా నటిస్తూనే సినిమాను నిర్మించాలని సిద్ధం అయ్యాడు. జీ సంస్థతో కలిసి ఆర్య ఈ సినిమాను నిర్మించేందుకు చర్చలు జరిగాయి. స్క్రిప్ట్ ముగింపు దశకు వచ్చేప్పటికి బడ్జెట్ విషయంలో క్లారిటీ వచ్చింది. ఈ సీక్వెల్‌ను దర్శకుడు పా రంజిత్ రూ.80 కోట్లతో రూపొందించాలని నిర్ణయించుకున్నాడు. అందుకు తగ్గట్లుగానే స్క్రిప్ట్‌ను రెడీ చేశాడు.ఆర్య సినిమాకు రూ.80 కోట్ల బడ్జెట్ అంటే చాలా పెద్ద రిస్క్. పైగా పా రంజిత్ చాలా నమ్మకంతో దాదాపు రూ.150 కోట్లతో తీసిన తంగలాన్ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. ఆ సినిమా నిర్మాతలకు భారీ నష్టాన్ని తంగలాన్ మిగిల్చింది. విక్రమ్ వంటి స్టార్‌తోనే పా రంజిత్ రూ.100 కోట్ల వసూళ్లు సాధించలేక పోయాడు. కనుక ఆర్య సినిమాకు రూ.80 కోట్ల బడ్జెట్ అంటే చాలా ఎక్కువ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆ కారణం వల్లే ఈ సీక్వెల్ నిర్మాణ బాధ్యత నుంచి జీ సంస్థ తప్పకుందనే పుకార్లు వినిపిస్తున్నాయి. జీ సంస్థ తప్పుకోవడంతో ఆర్య సొంతంగా సినిమాను నిర్మించే పరిస్థితి లేకపోవడంతో మరో కొత్త నిర్మాతను వెతుక్కునే పరిస్థితి వచ్చింది.పా రంజిత్, ఆర్యలు ఇప్పటికే పలువురు నిర్మాతలతో చర్చలు జరిపారు. సర్పట్ట పరంబారై సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకున్న మాట వాస్తవం. అయితే థియేటర్‌లో విడుదల అయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది అనేది తెలిసేది. ఓటీటీ స్ట్రీమింగ్ కావడం వల్ల సీక్వెల్‌కి థియేటర్‌లో ఎంత మేరకు స్పందన వస్తుంది అనే విషయాన్ని చెప్పలేం అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం మంది నిర్మాతలు ఆర్య హీరోగా సినిమాకు రూ.80 కోట్ల బడ్జెట్ పరిమితిని దాటిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కొన్నాళ్లు చూసి నిర్మాతలు ఎవరూ రాకుంటే బడ్జెట్ తగ్గించి రూపొందించేందుకు పా రంజిత్ సిద్ధం అయ్యే అవకాశాలు ఉన్నాయని తమిళ్ సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. పా రంజిత్ గత చిత్ర ఫలితం, ఆర్య గత చిత్రాల మార్కెట్‌ను పరిధిలో పెట్టుకుని సర్పట్ట 2 సినిమాను రూ.50 కోట్ల లోపు బడ్జెట్‌తో రూపొందిస్తే సేఫ్ ప్రాజెక్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని కోలీవుడ్ సినీ విశ్లేషకుల అభిప్రాయం. మరి పా రంజిత్, ఆర్యల తుది నిర్ణయం ఏంటి అనేది చూడాలి.

## కాజల్ ఈ ఎక్స్‌ట్రా డోస్ అందుకేనా..?

హీరోయిన్స్ కి పెళ్లైతే దాదాపు కెరీర్ క్లోజ్ అయినట్టే అన్నట్టుగా చెప్పుకుంటారు. ఐతే ఒకప్పుడు పరిస్థితి వేరు అసలు పెళ్లైన హీరోయిన్ ని సినిమాల్లో తీసుకోవాలంటేనే మేకర్స్ ఆలోచించే వారు కానీ పెళ్లికి హీరోయిన్ యాక్టింగ్ కి సంబంధం లేదు అని తెలుసుకునే సరికి చాలా టైం పట్టింది. అంతేకాదు హీరోయిన్స్ పెళ్లికి ముందు ఎంత రెచ్చిపోయినా కూడా పెళ్లైతే మాత్రం సినిమాలకు బై బై చెప్పడం లేదంటే ఒకటి అరా చేసినా కూడా పద్ధతిగా కనిపించే పాత్రలే చేసే వారు.ఐతే కాలం మారింది ఇప్పుడు పెళ్లైన హీరోయిన్స్ కూడా స్టార్ ఛాన్స్ లు అందుకుంటున్నారు. పెళ్లి కాకముందు ఎలా గ్లామర్ షో చేశారో ఆఫ్టర్ మ్యారేజ్ మరింత రెచ్చిపోతున్నారు. దీనికి కారణం సినిమాలు అలవాటైన వాళ్లు ఆఫ్టర్ మ్యారేజ్ మళ్లీ ఏదో కొత్త పని చేయలేరు. అందుకే మళ్లీ సినిమా ప్రయత్నాలు చేస్తారు. ఐతే పెళ్లైనా కూడా కొందరి భామల్లో పెద్దగా మార్పు రాదు. అలాంటి వారికి మళ్లీ వరుస ఛాన్స్ లు వస్తుంటాయి.ఐతే పెళ్లై ఒక బేబీకి తల్లైన తర్వాత కూడా కొంతమంది భామలు అదరగొట్టేస్తుంటారు. అలాంటి వారిలో కాజల్ అగర్వాల్ ఉంటుంది. ఆచార్య టైం లో పెళ్లి చేసుకున్న అమ్మడు త్వరగానే ఒక బాబుకి జన్మనిచ్చింది. ఐతే పెళ్లైనా తను సినిమాలు చేసేందుకు అభ్యంతరం ఏమి లేదని చెబుతూ వచ్చింది కానీ ఆఫ్టర్ మ్యారేజ్ కాజల్ లో మార్పులు కనిపించాయి. అయినా సరే తన ప్రయత్నాలు తాను చేస్తూ వచ్చింది.ముఖ్యంగా తెలుగులో భగవంత్ కేసరి, సత్యభామ, ఇండియన్ 2 సినిమాల్లో కాజల్ మెరిసింది. ఐతే ఆ సినిమాలేవి ఆమెకు పెద్దగా ఉపయోగపడలేదు. ప్రస్తుతం బాలీవుడ్ లో సల్మాన్ సికందర్ లో కాజల్ నటించింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో కాజల్ యాక్టివ్ గా ఉంటుంది. రీసెంట్ గా జరిగిన సికందర్ ఈవెంట్ లో కాల జిగేల్ అనిపించే గ్లామర్ షో చేసింది. సౌత్ స్టార్ గా ఉన్నప్పుడు కూడా కాజల్ ఇలా రెచ్చిపోయింది లేదు. కానీ ఎలాగైనా కెరీర్ ని మళ్లీ గాడిన పడేసుకోవాలనే ఆలోచనతో కాజల్ ఇలా చేస్తుందనిపిస్తుంది.కాజల్ గ్లామర్ షో ఆమె ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చింది. సికందర్ కోసం కాజల్ చేసిన ఈ అటెంప్ట్ ఏదైతే ఉందో అక్కడ ఏమో కానీ కాజల్ ని ఇష్టపడే తెలుగు ఫ్యాన్స్ ని అలరించింది. అమ్మడికి తెలుగులో మంచి సినిమాలు పడితే మళ్లీ మునుపటి ఫాం ని కొనసాగిస్తుందని కాజల్ ఫ్యాన్స్ భావిస్తున్నారు.



## చిలసౌ హీరోయిన్ ఎక్కడ..?



ఏడేళ్ల క్రితం చిలసౌ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ రుహాని శర్మ. ఆ సినిమాలో అమ్మడి యాక్టింగ్ కి తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. స్ట్రాంగ్ ఉమెన్ రోల్ లో రుహాని నటన ఆకట్టుకుంది. ఐతే ఆ సినిమా తర్వాత రుహాని శర్మ హిట్ సినిమా చేసింది. అది కాస్త పర్వాలేదు అనిపించినా మిగతా సినిమాలన్నీ కూడా పెద్దగా ఆశించిన ఫలితం ఇవ్వలేదు. అంతేకాదు చేసినా ఆ సినిమాలు కూడా అంత బజ్ క్రియేట్ చేయలేదు.అందుకే మంచి నటి అని క్రేజ్ తెచ్చుకున్నా కూడా రుహాని శర్మ అవకాశాలు అందుకోలేదు. లాస్ట్ ఇయర్ విక్టరీ వెంకటేష్ తో సైంధవ్ సినిమా చేసింది ఈ అమ్మడు. అంతేకాదు శ్రీరంగ నీతులు, ఆపరేషన్ వాలెంటైన్, లవ్ మీ సినిమాల్లో నటించింది. వీటితో పాటు హిందీలో బ్లాక్ అవుట్ సినిమాలో కూడా నటించింది.ప్రస్తుతం మాస్క్ అనే తమిళ సినిమాలో నటిస్తుంది రుహాని శర్మ. ఐతే తెలుగులో అమ్మడికి గుర్తింపు వచ్చినా కూడా స్టార్ ఛాన్స్ లు రాలేదు. అంతేకాదు చిలసౌ తర్వాత కథలు, సినిమాల విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే రుహాని శర్మ కెరీర్ ఇలా ఉందని చెప్పొచ్చు. ఇలా వచ్చి అలా స్టార్ డం తెచ్చుకుంటున్న హీరోయిన్స్ ఉండగా ఇంత టాలెంట్ ఉన్నా సరే రుహాని శర్మ పాపులారిటీ విషయంలో వెనకపడింది.ఐతే సినిమాల కన్నా రుహాని క్రేజీ ఫోటో షూట్స్ కి ఎక్కువమంది ఫ్యాన్స్ ఉన్నారు. గ్లామర్ షో విషయంలో కూడా రుహాని బ్లాస్ట్ చేస్తుంది. రుహాని ఫోటో షూట్ వచ్చింది అంటే ఫాలోవర్స్ అంతా కూడా ఫుల్ ఖుషి అవుతారు. సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉన్న భామల్లో ఒకరైన రుహాని సినిమాల విషయంలో మాత్రం ఆశించిన విధంగా అవకాశాలను అందుకోవట్లేదు.మరి రుహాని శర్మ తెలుగులో కూడా వరుస ఛాన్స్ లు అందుకుంటే చూడాలని తెలుగు ఆడియన్స్ కోరుతున్నారు. గ్లామర్ షోలో నెక్ట్స్ లెవెల్ ట్రీట్ అందించే రుహాని యాక్టింగ్ లో కూడా పాత్రకి పూర్తిస్థాయి న్యాయం చేస్తుంది. మరి అలాంటి టాలెంట్ ఉన్న భామ ఇలా ఖాళీగా ఉండటం ఏమాత్రం మంచిది కాదని చెప్పొచ్చు. మరి రుహాని శర్మ ఇక మీదట అయినా సినిమాల విషయంలో గేర్ మర్చి ప్రయత్నిస్తే వర్క్ అవుట్ అవుతుందేమో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM